జూన్ 24, ప్రజాపాలన ప్రతినిధి:

జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాపాలన
NEWS IS RIGHT
Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*
https://prajapalana.com/epaper.php

చదవండి... చదివించండి... చందాదారులుగా చేరండి...
జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన
న్యూస్ ఈజ్ రైట్
6-2-29/3/12, 3వ అంతస్తు,
దౌలత్ ప్లాజా, లక్డీకాపూల్, హైదరాబాద్ - 004
వివరాలకు సంప్రదించండి : 8886022523

సంపుటి 12 సంచిక 279 విశాఖపట్నం | శుక్రవారం 25 జూన్ 2021 | 8 పేజీలు | వెల : 5.00

### రూ.34 వేల కోట్లతో జగనన్న కాలనీల్లో ...
# మౌలిక సదుపాయాలు:జగన్
### గృహ నిర్మాణం, జగనన్న కాలనీలపై సీఎం వైఎస్ జగన్ సమీక్ష



అమరావతి,జూన్ 24, ప్రజాపాలన ప్రతినిధి: నవరత్నాలు–పేదలందరికీ ఇళ్లు పథకం(గృహనిర్మాణశాఖ)పై ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గురువారం తన క్యాంపు కార్యాలయంలో సమీక్ష నిర్వహించారు. ఇళ్ల నిర్మాణ ప్రగతి, జగనన్న కాలనీల్లో మౌలిక సదుపాయాల కల్పనపై కార్యాచరణ ప్రణాళిక, టిడ్కో ఇళ్లపై సీఎం సమగ్ర సమీక్ష జరిపారు. ఇళ్ల నిర్మాణంపై ముఖ్యమంత్రికి అధికారులు వివరాలు అందించారు. కాలనీల్లో మ్యాపింగ్, జియో ట్యాగింగ్, జాబ్‌కార్డుల జారీ, రిజిస్ట్రేషన్ పనులు అన్నిచోట్ల దాదాపుగా పూర్తికావొచ్చాయని అధికారులు తెలిపారు. 3.03 లక్షల ఇళ్లు ఇప్పటికే నిర్మాణాలు ప్రారంభమయ్యాయని అధికారులు పేర్కొన్నారు. జులై 10 కల్లా మొత్తం 7 లక్షల ఇళ్ల నిర్మాణాలు ప్రారంభం అవుతాయని వెల్లడించారు. ఆప్షన్‌లో భాగంగా ప్రభుత్వం కట్టే ఇళ్లు శ్రావణ మాసం ప్రారంభంకాగానే మొదలుపెడతామని అధికారులు తెలిపారు. జూన్ 2022 నాటికల్లా మొదటి విడత ఇళ్ల నిర్మాణాన్ని పూర్తిచేస్తామని అధికారులు తెలిపారు. నాణ్యత నిర్ధారణ కోసం ఇంజనీర్లు, గ్రామ, వార్డు సచివాలయాల్లో ఉన్న ఇంజనీరింగ్ అసిస్టెంట్లకు శిక్షణ కార్యక్రమాలు కూడా ఏర్పాటు చేస్తున్నామని అధికారులు వెల్లడించారు. ఐఐటీలు ఇతర సంస్థల సహకారంతో శిక్షణ ఇప్పిస్తున్నామన్నారు. అలాగే లే అవుట్ల వద్ద నీటి సదుపాయం, తదితర మౌలిక వసతుల కల్పనపైనా సీఎం సమీక్షించారు. రూరల్, అర్బన్ కలిపి 9,024 లే అవుట్లలో తాగునీరు, కరెంటు సదుపాయాలపై సీఎం సమీక్ష జరిపారు.

ఈ సందర్భంగా సీఎం వైఎస్ జగన్ ఏమన్నారంటే...:

ఇళ్ల నిర్మాణానికి అవసరమైన నీళ్లు, కరెంటు సౌకర్యాలు ఏర్పాటులో ఏమైనా సమస్యలు ఉంటే శరవేగంగా పరిష్కరించాలని సీఎం ఆదేశం.. దీనిమీద మరింత ధ్యాస పెట్టండి.

వారంరోజుల్లో అన్ని లే అవుట్లలో పనులు పూర్తికావాలి.

ఇళ్ల నిర్మాణాన్ని దృష్టిలో ఉంచుకుని రవాణా ఛార్జీలు సహా ఇతరత్రా రేట్లు అమాంతంగా పెరగకుండా తగిన చర్యలు తీసుకోవాలి.

(మిగతా 2లో..)

### మాన్సాస్ భూముల వ్యవహారంపై విచారణ
#### ఫిర్యాదులపై విచారణకు ఆరు కమిటీల ఏర్పాటు



విశాఖపట్నం: మాన్సాస్ భూముల వ్యవహారంపై విచారణ ప్రారంభమైంది. దేవాదాయ శాఖ డిప్యూటీ కమిషనర్ పుష్పవర్ధన్ ఆధ్వర్యంలో విచారణ చేపట్టారు. ఫిర్యాదులపై విచారణకు ఆరు కమిటీలను ఏర్పాటు చేశారు. మాన్సాస్ భూముల రికార్డులు మొత్తం డిజిటైజేషన్, మాన్సాస్ భూముల సర్వే, భూముల రికార్డుల్లో వాస్తవాల పరిశీలన, మాన్సాస్ భూముల్లో ఇసుక తవ్వకాలపై విచారణ, మాన్సాస్ కార్యాలయాల రికార్డుల తనిఖీలు చేపట్టడంతో పాటు, మాన్సాస్ విద్యాలయాల నిధుల వినియోగంపై మరో కమిటీ ఆరా తీయనుంది. నెల రోజులు గడువుగా నివేదిక ఇవ్వాలని కమిటీ నిర్ణయించింది. మన్సాస్‌కు చెందిన 14 వేల ఎకరాల భూమితో పాటు సీతారామ వేణుగోపాలస్వామి ఆలయాలకు చెందిన ఆరు వేల ఎకరాల భూముల బదలాయింపుపై కూడా కమిటీ విచారణ చేపట్టింది.

### ఏపీలో 22 మంది డీఎస్పీల బదిలీ

అమరావతి: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం భారీగా డీఎస్పీలను బదిలీ చేసింది. రాష్ట్రంలో 22 మంది డీఎస్పీలను బదిలీ చేస్తూ ప్రభుత్వం గురువారం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు డీజీపీ ఉత్తర్వులు జారీ చేశారు.

### కేంద్ర ఆర్థిక మంత్రితో ఎంపీ విజయసాయిరెడ్డి భేటీ



ఢిల్లీ: కేంద్ర మంత్రి నిర్మలాసీతారామన్‌తో వైఎస్సార్‌సీపీ ఎంపీ విజయసాయిరెడ్డి గురువారం భేటీ అయ్యారు. టీటీడీకీ జీఎస్టీ నుంచి మినహాయింపు ఇవ్వాలని కేంద్రమంత్రిని కోరారు. గతంలో వుడా(విశాఖపట్నం అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ) చెల్లించిన రూ.219 కోట్లను వడ్డీతోసహా రీఫండ్ చేయాలని విజ్ఞప్తి చేశారు. అప్పిలేట్ ట్రిబ్యునల్ తీర్పు ప్రకారం రీఫండ్ చేయాలని కేంద్రాన్ని విజయసాయిరెడ్డి కోరారు.

### కేంద్రమంత్రి రవిశంకర్‌ప్రసాద్‌తో మంత్రి బుగ్గన భేటీ



ఢిల్లీ: కేంద్ర న్యాయశాఖ మంత్రి రవిశంకర్ ప్రసాద్‌తో ఏపీ ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ గురువారం భేటీ అయ్యారు. మంత్రితో పాటు ఏపీ ఆర్థిక శాఖ కార్యదర్శి రావత్, ఏపీ భవన్ రెసిడెంట్ కమిషనర్ భావనా సక్సేనా ఉన్నారు. భేటీ అనంతరం మంత్రి బుగ్గన మీడియాతో మాట్లాడుతూ, ఏపీలో నేషనల్ లా వర్సిటీని ఏర్పాటు చేయాలని కేంద్రాన్ని కోరామని తెలిపారు.ఆంధ్రప్రదేశ్‌లో భారత్ నెట్ పనులు వేగవంతం చేయాలని అడిగామన్నారు. ప్రతి గ్రామానికి ఇంటర్నెట్ కనెక్టివిటీ చేయాల్సిన అవసరం ఉందని.. ఏపీలో ఎస్సీ కమిషన్ ఏర్పాటుకు ఆమోదం తెలపాలని కోరామని తెలిపారు. అన్ని అంశాలపై కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందించారని మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ వెల్లడించారు.

### జగన్‌కు వ్యతిరేకంగా గత పదేళ్లుగా కుట్రలు:సజ్జల



తాడేపల్లి,జూన్ 24, ప్రజాపాలన ప్రతినిధి: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి వ్యతిరేకంగా గత పదేళ్లుగా కుట్రలు జరుగుతూనే ఉన్నాయని ప్రభుత్వ సలహాదారు, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి అన్నారు. కక్షసాధింపు చర్యల్లో భాగంగానే ఆనాడు వైఎస్ జగన్‌పై కేసులు పెట్టారని ఆయన వ్యాఖ్యానించారు. తాడేపల్లిలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. చంద్రబాబు ఓటుకు కోట్లు కేసు వ్యవహారం వెలుగు చూశాకే, వైఎస్ జగన్‌పై దాదాపు 30 కేసులు బనాయించారన్నారు. కాగా, టీడీపీ నేతలపై ఉన్న కేసులను నాటి చంద్రబాబు ప్రభుత్వం కొట్టేసిందని, వ్యవస్థలను మేనేజ్ చేయడంలో చంద్రబాబు దిట్ట అని సజ్జల పేర్కొన్నారు. ఈటీవీ, ఏబీఎన్, టీవీ5 ఛానల్‌లు విషప్రచారానికి అలవాటు పడ్డాయని, ఇందులో భాగంగానే పదే పదే కేసులు వేస్తూ ప్రభుత్వ పనితీరుకు ఆటంకం కలిగిస్తున్నాయని ఆరోపించారు. పెట్రో ధరలు ఎవరు పెంచారో చెప్పకుండా వార్తలు రాస్తున్నాయని సజ్జల రామకృష్ణారెడ్డి ధ్వజమెత్తారు.ఏపీ, తెలంగాణల మధ్య నీటి వాటాల పంపకంపై ఆయన మాట్లాడుతూ.. పొరుగు రాష్ట్రాలతో స్నేహపూర్వక సంబంధాలే కోరుకుంటున్నామని, కేటాయించిన దాని కంటే ఒక్క చుక్క నీరు కూడా ఎక్కువ తీసుకోవడం లేదని వెల్లడించారు. కేటాయింపులకు అనుగుణంగానే ఏపీ ప్రాజెక్టులు ఉన్నాయని, మొత్తంగా రాష్ట్ర ప్రయోజనాలే తమకు ముఖ్యమని పేర్కొన్నారు. పరీక్షల విషయమై స్పందిస్తూ.. విద్యార్థుల భవిష్యత్ కోసమే పరీక్షలు నిర్వహించాలనుకుంటున్నామని తెలిపారు.

# టెన్త్, ఇంటర్ పరీక్షలు రద్దు



అమరావతి,జూన్ 24, ప్రజాపాలన ప్రతినిధి: ఆంధ్రప్రదేశ్‌లో టెన్త్, ఇంటర్ పరీక్షలు రద్దు చేస్తున్నట్లు రాష్ట్ర విద్యాశాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ ప్రకటించారు. గురువారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ, ఇంటర్ పరీక్షలపై సుప్రీంకోర్టులో విచారణ జరిగిందని.. సుప్రీం ఆదేశాల ప్రకారం జులై 31 నాటికి పరీక్షల నిర్వహణ సాధ్యం కాదని తెలిపారు. ఈ విషయాన్ని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లామని తెలిపారు. పరీక్షల నిర్వహణ, ఫలితాలకు 45 రోజుల సమయం పడుతుందని మంత్రి సురేష్ పేర్కొన్నారు. మార్కులు ఎలా ఇవ్వాలన్నదానిపై హైపవర్ కమిటీ ఏర్పాటు చేస్తామని.. హైపవర్ కమిటీ నివేదిక తర్వాతే మార్కులపై నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. సుప్రీంకోర్టు సూచన మేరకే పరీక్షల రద్దు చేసినట్లు మంత్రి ఆదిమూలపు సురేష్ వెల్లడించారు.

## పూలే - అంబేడ్కర్ రాజ్యాధికార సమితి (PARS)
అంబేడ్కర్ రాజనీతి మూవ్‌మెంట్ (ARM)
(A Unit of JAC Regn. No. 1047 of 2016)
Central Office: # 6-2-29/3/12, 3rd Floor, Doublat Plaza, Lakdi-Ka-Pool, Hyderabad - 500 004
https://ambedkarrajaneethi.com E-mail : ambedkarrajaneethimovement@gmail.com

ఆత్మ గౌరవ పరిరక్షణే మన లక్ష్యం - రండి కదలిరండి

బహుజన మిత్రులారా !
జై భీమ్

భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 74 సంవత్సరాలు అయినప్పటికీ 85% బహుజనుల సమస్యలు సమస్యలుగానే ఉంటున్నాయి.

అత్యధిక జనాభా కలిగి ఉన్న బహుజనులు కూడా, బహుజన సమస్యలను మెమోరాండం ద్వారానే ప్రభుత్వాలను అడుక్కుంటునారు. సమస్యలు అర్థం కాని అల్పసంఖ్యాక ఆధిపత్యకులాలు ఈ దేశాన్ని ఏలుతున్నారు. మన దేశాభివృద్ధి జరగాలంటే సమస్యలకు పరిష్కారం తెలిసిన బహుజనులు, పూలే పోరాట పటిమతో బాబాసాహెబ్ డా॥ అంబేడ్కర్‌గారు రాజ్యాంగం ద్వారా కల్పించిన హక్కులతో ఒకరి సమస్యను ఒకరు సమర్థించు కుంటూ చేయి చేయి కలిపి ముందుకు సాధిద్దాం. బహుజన కులాల మధ్య అంతరాలను తొలగించి సభ్యత్వాలను పెంపొందిస్తూ బహుజనుల ఆత్మ గౌరవాన్ని కాపాడుకొందాం.

సమ సమాజ స్థాపనకు ఈ సామాజిక ఉద్యమంలో లక్షలాది మంది మెంబర్స్‌గా చేరడం వల్ల మన సమస్యలను మనమే పరిష్కరించుకోవడమే కాకుండా బహుజన రాజ్యాధికారం వైపు నడిపించగలము.

ప్రధాన ఆశయాలు

సమసమాజ స్థాపనకు పూలే అంబేడ్కర్ రాజ్యాధికార సమితి (PARS) అశయాల పట్ల అవగహన కల్పించడానికి రండి కదలి రండి.

1. బహుజన సమస్యలను సంవత్సరాల తరబడి పరిష్కారం కాకుండా పేద వాడిని ఇంకా పేదవాడుగా.... గుడిసెలను ఇంకా పూరిగుడిసెలుగా... మురికి వాడలను ఇంకా మురికి కుపాలుగా చేస్తూ.. అల్ప సంఖ్యాక ఆధిపత్య కులాలు పరిపాలిస్తున్నారు. అందువల్ల దేశాభివృద్ధి కావాలంటే సమస్యలను పరిష్కరించే సత్తా ఉన్న అత్యధిక జనాభా కలిగిన బీసీలను ముఖ్యమంత్రిగా ఎన్నుకోవాలనేది ప్రతిపాదన.
2. మహిళలను అబలలుగా ఈ సమాజం చిత్రీకరిస్తుంది. కాబట్టి అబల కాదు సబల అని నిరూపించడానికి అన్ని రంగాల్లో మహిళలకు 50% రిజర్వేషన్లు కల్పించాలని ప్రతిపాదిస్తుంది.
3. ఏ కులం సమస్యలు ఆ కులం వారికే తెలుస్తాయి. కానీ 40 లక్షల జనాభా ఉన్న కులాలు ఇంకా అసెంబ్లీ మెట్లు ఎక్కలేదు. కాబట్టి 5 లక్షల జనాభా ఉన్న ప్రతి కులం నుండి నాయకులను అసెంబ్లీకి ఎమ్మెల్యేలుగా పంపాలని ప్రతిపాదన.
4. రిజర్వేషన్ల వల్ల రాష్ట్రం నాశనం అవుతుందని కొంతమంది అల్ప సంఖ్యాకులయిన పాలక కులాల వారు బాధపడుతున్నారు. అందువల్ల భారత రత్న బాబా సాహెబ్ డా॥ బి.ఆర్. అంబేడ్కర్ గారు భారత రాజ్యంగ పీఠికలో ప్రతిపాదించిన సమానత్వ సిద్ధాంతం ప్రకారం రిజర్వేషన్లను జనాభా ప్రాతిపదికన అన్ని రంగాల్లో అవకాశాలు కల్పిస్తూ మీరెంతో మీకంత (మీ జనాభా ఎంతో మీకంత రిజర్వేషన్) అని ప్రతిపాదిస్తుంది.
5. డా॥ బి.ఆర్. అంబేడ్కర్ గారు ప్రతిపాదించిన విధంగా ముస్లీం, క్రిస్టియన్, ఎస్సీ, ఎస్టీ, బుద్ధిస్టులకు సేపరేట్ ఎలక్టోరేట్ (ప్రత్యేక నియోజక వర్గాలు) అవసరమని ప్రతిపాదిస్తుంది.

ఈ ప్రతిపాదనలలో ఏ ఒక్క ప్రతిపాదనను అంగీకరించినా... వారు ప్రతి ఒక్కరూ వారి వారి కుటుంబ సభ్యులతో సహా www.ambedkarrajaneethi.com వెబ్సైట్ ద్వారా సభ్యులుగా చేరి ఆశయ సాధనకు మద్దతు తెలిపి, బహుజన ఆత్మగౌరవాన్ని పరిరక్షించు కునేందుకు రండి.. కదలి రండి...

కమిటీల నిర్మాణం

రెండు తెలుగు రాష్ట్రాలలో రాష్ట్ర, జోనల్, పార్లమెంట్, అసెంబ్లీ, మండల స్థాయిలలో కమిటీల నిర్మాణం జరుగుతుంది.
ప్రతి కమిటీలో కనీసం 21 మంది లేదా అంతకంటే ఎక్కువమంది సభ్యులుగా ఉంటారు.
అదేవిధంగా ప్రతి కమిటీలో కనీసం 7 కులాలనుండి లేదా అంతకంటే ఎక్కువ కులాల నుండి ప్రాతినిధ్యం కలిగివుంటుంది

ఆశయాలు

ఆత్మ గౌరవ పరిరక్షణే మన లక్ష్యం - రండి కదలిరండి

1. చట్టపరమైన రిజర్వేషన్స్ అమలుకు నోడల్ మానిటరింగ్ వ్యవస్థను ఏర్పాటు చేయుట.
2. ప్రైవేట్ రంగంలో నడిచే అన్ని సంస్థలలో రిజర్వేషన్ చట్టాన్ని అమలు చేయుట, వాటి వివరాలను సంస్థ నోటీస్ బోర్డులలో పెట్టి సమాచార హక్కు చట్టం (RTI ACT) పరిధిలో ఉంచుట.
3. కులనిర్మూలనలో భాగంగా జనాభా గణనలో "సమతా కులం" అనే పేరు మీద ఒక కొత్త కులాన్ని చేర్చి, వారికి ఆర్థిక, సామాజిక రంగాలలో ప్రాధాన్యతను ఇస్తూ, కులాంతర వివాహం చేసుకున్నవారికి ప్రాణ, ఆస్తీ, సామాజిక రక్షణ కల్పించడానికి బాధ్యత వహించడం. కులనిర్మూలన కోసం "సమతా కులమే" ఏకైక కులంగా ఉంచుట.
4. నిరుద్యోగ నిర్మూలన కొరకు 7వ తరగతి నుండి పిజి చేసిన ప్రతి నిరుద్యోగులకు వారికి ఇష్టమైన ఉద్యోగ, వ్యాపార రంగాలలో స్టైఫండ్‌తో కూడిన శిక్షణ అవకాశాలను కల్పించుట.
5. అన్ని ప్రభుత్వ పాఠశాలలను, రెసిడెన్షియల్ స్కూల్స్‌గా మార్చి, అందరికి ఉచిత నిర్బంధ విద్యను అందించుట.
6. రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధరను ముందుగానే ప్రకటిస్తూ, విపత్కర పరిస్థితుల్లో కౌలు రైతు / రైతుకు నష్టపరిహారం చెల్లించుట.
7. భూమి లేని రైతులందరికి నాలుగు ఎకరాల భూమి ఇచ్చుట
8 భారతదేశ ఆర్థిక అభివృద్ధిలో ప్రతిపౌరుడిని భాగస్వామిగా చేస్తూ దేశం వదిలి పారిపోని బహుజనులకు వారి వ్యాపార వ్యవసాయ రంగాలకు గాను రూ. 2,00,000/- (అక్షరాలా రెండు లక్షల రూపాయలను) హామి లేని ఋణాన్ని కేవలం ఆధార్ కార్డు ఆధారంగానే ఇచ్చి, చెల్లింపులనంతరం రెట్టింపు ఋణాలిచ్చి ప్రోత్సాహించుట.
9. రాష్ట్ర ముఖ్యమంత్రి నుండి చిరు ఉద్యోగి వరకు అందరూ విధిగా ప్రభుత్వా ఆసుపత్రిలోనే చికిత్స చేయించుకొనుట.
10. ప్రతి పూరిగుడిసెను విశాలమైన వీదులలో ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా పక్కా గృహాలను నిర్మించుట.
11. అన్ని సమస్యలకు మూలకారణం అయిన "మద్యపానాన్ని" పూర్తిగా నిషేదించుట.
12. మతం మారినా కులం మరాదు కాబట్టి రాజ్యాంగం కల్పించిన మత స్వేచ్ఛను ఎస్సీలకు వర్తింపచేయుట.
13. కార్మికులకు, కర్షకులకు, వలస కూలీలకు, వ్యవసాయ కూలీలకు, రూ. 50,00,000/- విధిగా జీవిత భీమాను కల్పించుట.
14. కుటీర పరిశ్రమలను పెట్టాలనే ఆసక్తివున్నవారికి మౌళిక వసతులు కల్పించి, వాటిని అద్దెకిచ్చి వారి ఉత్పత్తులకు మార్కెటింగ్ సదుపాయం కల్పించుట.
15. భూమిలేని ముస్లింలకు, కిష్టియన్‌లకు మరియు హిందువులకు ఆయా సంస్థల ఆధీనంలో గల భూములను పంచుట.
16. దేవాదాయ భూములను, భూమిలేని పేద రైతులకు కౌలుకు ఇచ్చుట.
17. రాష్ట్ర పోలీస్ వ్యవస్థను ఒక ప్రత్యేక సంస్థగా రూపొందించుట.
18. ప్రజల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తెచ్చి నమోదైన ప్రతి ఒక ప్రింట్ & ఎలక్ట్రానిక్ మీడియా కు చిన్నా పెద్ద తారతమ్యం లేకుండా ప్రపోర్షనేట్‌గా ప్రభుత్వ అడ్వర్టైజ్‌మెంట్స్‌ను ఇచ్చి ప్రోత్సాహించుట.
19. రాజకీయ, వ్యాపార, ఉద్యోగ రంగాలలో లంచం ఇచ్చే అవినీతి పరులను పాము కంటే విషపూరితమైన వ్యక్తిగా భావించుట.
20. ఎన్నికల్లో డబ్బులు పంచే వ్యక్తులను, ఆయా కుటుంబాలను ఎన్నికల్లో పోటి చేయకుండా, పోటీకి అనర్హులుగా ప్రకటించుట. రాజకీయ పార్టీల రిజిస్ట్రేషన్ రద్దు చేయుట.

అసక్తి ఉన్నవారు సంప్రదించగలరు

ఆంధ్రప్రదేశ్
డా॥ ప్రత్యూష సుబ్బారావు కన్వీనర్, 9030644440
డా॥ పి. పరమ శివన్, 9440077239
సమ్మి అప్పారావు 9440137451
అమిరిశెట్టి శ్రీధర్ 9491664469
దేవి 9394668555
యం. కమలాకర్ రావు, 9393921011
సొంటి నాగరాజు, 9959488555
కె. హనుమంత్‌రావు ముదిరాజ్ 9392004473
అనుశ్చంద్ర ప్రసాద్ 7989747376

తెలంగాణ
మల్లెల రామనాథం, 9346939481
అరెపల్లి రాజేందర్, 9440918371
డా॥ గుండు కిష్టయ్య ముదిరాజ్, 9948335870
నాగుల శ్రీనివాస్ యాదవ్, 9849170810
లాల్ కృష్ణ ప్రసాద్, 9949479292
రమ్య కురుమ,
ఉప్పు సత్యనారాయణ, 8688300704
డి. గోవర్ధన్, 9963300551

Central Working Committee Members :
జె.బి. రాజు బహుజన IIS-vrs నిశాంత్ బహుజన
డా॥ గూడూరు సీతామహాలక్ష్మీ 8008840506
గుంజి నరసింహా రావు 7995914086
దూలపల్లి వాణి 8019033885
నేషనల్ కన్వీనర్ డా॥ కె. శివభాగ్యారావు బహుజన IRS-vrs
జై భీమ్... జై పూలే... జై భారత్

# మేము అధికారంలోకి వస్తే "దశలవారీగా మద్యపాన నిషేదం చేస్తాం



సత్తెనపల్లి, జూన్ 24, ప్రజాపాలన ప్రతినిధి: మాటతప్పం మడం తిప్పం'అన్నారు రెండు సంవత్సరాలు అయిన ఆ దిశగా ఒక్క అడుగు కూడా వెయ్యకపోవటం ఏమి అంటారు అండి గౌరవ ముఖ్యమంత్రి గారు........శ్రీమతి పుట్టి లక్ష్మి సాంబ్రాజ్యం,,,భారతీయ జనతా పార్టీ రాష్ట్ర మహిళా మోర్చా కార్యదర్శి .... ఈ రోజు అనగా ది 24 .06.2021 తేదీన సత్తెనపల్లి పట్టణ భారతీయ జనతా పార్టీ కార్యాలయం అయిన తాడువాయి రాములు భవన్ లో పట్టణ బీజేపీ అధ్యక్షుడు దివ్వెల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జరిగిన ప్రెస్ నోట్ విడుదల చేశారు. దీనిలో ముఖ్య అతిధిగా బీజేపీ రాష్ట్ర మహిళా మోర్చా కార్యదర్శి శ్రీమతి పుట్టి లక్ష్మీ సాంబ్రాజ్యం మాట్లాడుతూ గౌరవ ముఖ్యమంత్రి శ్రీ వై.ఎస్ జగన్మోహనరెడ్డి గారు ఎన్నికలకు ముందు మేము అధికారంలోకీవస్తే దశలావారిగా మద్యపాన నిషేధం చేస్తాము అని అన్నారు ఆ దిశగా ఒక్క అడుగుకూడా రెండు సంవత్సరాలు పూర్తి అవుతున్నా వేయకపోగా మద్యం ధరలు 5 రేట్లు పెంచటం అదేమని అంటే ధరలు పెంచితే సేవించే వారి శాతం తగ్గుతారు అని చేబటం ఎంతవరకు సబబు అని ఆమె ప్రశ్నించారు. అంతేకాకుండా దేశంలో ఎక్కడా లేని క్రొత్త బ్రాండ్లు మన రాష్ట్రంలో ప్రవేశపెట్టి అధికార పార్టీ వాళ్లకు లాభం చేకూరేవిధంగా విధానం ఉన్నది అని,అంతేకాకుండా ప్రభుత్వ విధానం కరోనా విజృంభిన వేళ కూడా మద్యం వ్యాపారం పై ప్రత్యేక దృష్టి పెట్టినమిలో మద్యపాన నిషేధం దశల వారి గా తీసుకరావాలి అనే దానిలో ఎలాంటి చిత్తశుద్ధి లేదని మరి దీన్ని మరి మడమ తిప్పటం అనారా అని ఆమె ప్రశ్నించారు. ఒకచేత్తో మహిళలు కు పథకాల రూపంలో డబ్బులు ఇస్తూనే మరో చేత్తో మద్యం రేట్లు పెంచి కొందరు కుటంబాలు వీధిన పడేటట్లు చేస్తున్నారు. సమాజంలో అనేక నేరాలకు మూలం మద్యం మత్తులోనే జరుతున్నాయి అని తెలిసికూడా దీన్ని ప్రోత్సహించటం సరికాదు అని తక్షణమే మీకు మాట నిలబెట్టుకునే తత్వం ఉంటే మద్యపాన నిషేధం దశల వారిగా అమలు చేయలి అని బీజేపీ ద్వారా డిమాండ్ చేస్తున్నాము. ఈ సందర్భంగా పట్టణ బీజేపీ అధ్యక్షుడు దివ్వెల శ్రీనివాసరావు మాట్లాడుతూ సత్తెనపల్లి పట్టణములో ప్రభుత్వ మద్యం దుకాణాల దగ్గరే బహిరంగంగా మద్యం సేవిస్తున్న ఇక్కడ అధికారులు చోద్యం చూస్తున్నారే కానీ అలాంటి వారిపై ఎన్నిసార్లు పిర్యాదు చేసినా నేటి ఏలాంటి మార్పులేదు అని ,మరిముఖ్యం గా మార్కెట్ సమీపంలో ఉన్న షాప్ దగ్గర అటునుంచి మహిళలు,చిన్న పిల్లలు వెళ్తున్నా, అక్కడే వేరే వ్యాపార సంస్థలు ఉన్నా బహిరంగంగా మద్యం సేవించటాన్ని ఆపలేక పోవటం అధికారుల నిర్లక్ష్యంనకు నిలుటద్దం అని,మహానుభావులు శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య గారు జన్మించిన పట్నంలోనే పరిస్థితులు ఇంత దారుణంగా ఉంటే ఇంక రాష్ట్రంలో మిగిలిన ప్రాంతాల్లో ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు అని దివ్వెల అన్నారు. ఇకనైనా సంబందిత అధికారులు స్పందించి సత్తెనపల్లి పట్టణములో బహిరంగంగా మద్యం సేవించటాన్ని నిరోధించాలి అని బీజేపీ తరపున డిమాండ్ చేశారు. ఈ ప్రెస్ నోట్ కార్యక్రమంలో బీజేపీ నరసరావుపేట పార్లమెంట్ జిల్లా సాంస్కృతిక విభాగం అధ్యక్షులు శ్రీ పేరిపోగు విక్టర్, బీజేపీ నరసరావుపేట పార్లమెంట్ జిల్లా ఉపాధ్యక్షులు శ్రీ కట్టా శంకరరావు మరియు బీజేపీ సీనియర్ నాయకులు శ్రీ ఎల్.రవి తదితరులు పాల్గొన్నారు.

# రూ.34 వేల కోట్లతో జగనన్న కాలనీల్లో ...
## మౌలిక సదుపాయాలు:జగన్

(మొదటిపేజీ తరువాయి)

రూ.34వేల కోట్లతో జగనన్న కాలనీల్లో మౌలిక సదుపాయాలు కల్పించడం అన్నది ఒక కల.
గతంలో రాష్ట్రంలోకాని, దేశంలోకాని మౌలిక సదుపాయాల కల్పనకు ఇలా ఖర్చు చేసిన దాఖలాలు లేవు
ఇంత పెద్ద లక్ష్యాన్ని గతంలో ఎవరూ ఆలోచన చేయలేదు
దేవుడి దయ వల్ల ఈ గొప్ప కార్యక్రమాన్ని చేపట్టాం.
అవినీతికి తావుండకూడదు.
నాణ్యతకు పెద్ద పీట వేయాలి.
మనసా, వాచా, కర్మేణా ఈ పనుల పట్ల అధికారులు అంకితభావాన్ని ప్రదర్శించాలి.
అప్పుడే ఈ కార్యక్రమాన్ని చేయగలుగుతాం.
ఇంత పెద్ద కార్యక్రమాన్ని చేపట్టాలన్న ఆలోచన కూడా గతంలో ఎవరూ చేయలేదు.
దీన్ని నిజం చేయాలని నేను తపన పడుతున్నాను.
నా కల నిజం కావాలంటే మీ అందరి సహకారం కావాలి.

**మనందరి కల – పేదవాడి కల కావాలి**

నా కల మీ అందరి కల కావాలి.
మనందరి కల పేదవాడి కల కావాలి.
అప్పుడే ఈ కార్యక్రమం సాకారమవుతుంది.
పేదవాడికి అత్యుత్తమ జీవన ప్రమాణాలు అందించాలన్నది మన లక్ష్యం.
దేశం మొత్తం మనవైపు చూస్తోంది.
పేదలందరికీ ఇళ్లు పథకం ద్వారా ఏర్పాటవుతున్న కాలనీలను మురికివాడలుగా కాదు, పేదవాళ్లకు మంచి ప్రమాణాలున్న ఆవాసాలుగా తీర్చిదిద్దాలి.
దీనికి పై స్థాయి నుంచి కిందిస్థాయి అధికారి వరకూ సంకల్పంతో ముందుకు సాగాలి:

**నాణ్యత పై ఫిర్యాదులు, సలహాలకు ప్రత్యేక నెంబరు**

అవినీతికి తావులేని, నాణ్యతతో కూడిన పనులు చేయాలి:
నాణ్యతపై ఫిర్యాదులు, సలహాలకు ఒక ప్రత్యేక నెంబరు ఏర్పాటు చేయాలి.
దీనికి సంబంధించి ప్రతి లేఅవుట్‌లో ఒక బోర్డు ఏర్పాటు చేయాలి.
దీని ద్వారా వచ్చిన ఫీడ్ బ్యాక్‌పై కూడా ఎప్పటికప్పుడు సమీక్షించాలి.

**టిడ్కో ఇళ్లపైనా సీఎం సమీక్ష**

18 నెలల కాలంలో 2,08,160 యూనిట్లు పూర్తిచేస్తామన్న అధికారులు దాదాపు రూ.10వేల కోట్లు వీటికోసం ఖర్చు చేస్తామన్న అధికారులు.
ఈ సమీక్షా సమావేశానికి పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి బొత్స సత్యనారాయణ, గృహ నిర్మాణశాఖ మంత్రి చెరుకువాడ శ్రీరంగనాథరాజు, పురపాలక, పట్టణాభివృద్ధిశాఖ స్పెషల్ సీఎస్ వై శ్రీలక్ష్మి, గృహనిర్మాణశాఖ స్పెషల్ సీఎస్ అజయ్‌జైన్, ఆర్ధిక శాఖ కార్యదర్శి కెవివి సత్యనారాయణ, గృహనిర్మాణశాఖ కార్యదర్శి రాహుల్ పాండే, ఇంధనశాఖ కార్యదర్శి నాగులాపల్లి శ్రీకాంత్, ఏపీ స్టేట్ హౌసింగ్ కార్పొరేషన్ లిమిటెడ్ ఎండీ నారాయణ భరత్ గుప్తా ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు.

# నరసరావుపేట నందు వాణిజ్య పన్నుల శాఖ కార్యాలయం ప్రారంభం

**ముఖ్య అతిథులుగా హాజరైన నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస రెడ్డి , పార్లమెంట్ సభ్యులు లావు శ్రీకృష్ణదేవరాయలు**





నరసరావుపేట, జూన్ 24, ప్రజాపాలన ప్రతినిధి: దశాబ్దాల కాలంగా అద్దె భవనాలలో కొనసాగుతున్న వాణిజ్య పన్నుల శాఖ కార్యాలయం కోసం నిర్మితమైన భవనంలోకి మార్చటం అభినందనీయమని శాసన సభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. నరసరావుపేట పట్టణం లోని బరంపేట లో నూతనంగా నిర్మితమైన భవనంలోకి వాణిజ్యపన్నుల కార్యాలయం అడుగిడి గురువారం ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా శాసన సభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ, వ్యాపార పరంగా అభివృద్ధి చెందుతున్న నరసరావుపేట పట్టణానికి నూతన వసతులతో వాణిజ్య పన్నుల కార్యాలయం నిర్మించడం జరిగిందని, భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా భవనాలు అన్ని వసతులు సమకూర్చుట జరిగిందన్నారు. మంత్రి సహకారంతో ఇన్నాళు అద్దెభవనంలో ఉన్న ఈ శాఖ సొంత భవనానికి మారినందుకు సంతోషంగా ఉంది. వాణిజ్య పరంగా అభివృద్ధి చెందిన ప్రాంతంలో కొన్ని చెల్లింపు దారులు అధికంగా ఉన్నందున వ్యాపారంలో కొన్ని విధానంపై తరచు అవగాహన సదస్సులు నిర్వహించేందుకు అధికారులు కృషి చేయాలని కోరారు. విశాలమైన ప్రాంగణంలో నిర్మించిన వాణిజ్య పన్నుల కార్యాలయాన్ని అధికారులు పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని పార్లమెంటు సభ్యులు శ్రీ కృష్ణ దేవరాయలు కోరారు. ముఖ్య అతిధులు ప్రారంభోత్సవం చిహ్నంగా మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే, ఎంపీ శ్రీ కృష్ణ దేవరాయలు, చీఫ్ కమిషనర్ పీయూష్ కుమార్ , సంయుక్త కమిషనర్ కిరణ్ చౌదరి , ఉప కమిషనర్ నాగ జ్యోతి , ఉప కమిషనర్ మురళీ కృష్ణ ,సహాయ కమిషనర్ ముత్యాల రావు , నరసరావుపేట మార్కెట్ యార్డ్ చైర్మన్ హనీఫ్ , వైస్సార్సీపీ రాష్ట్ర కార్యదర్శి మిట్టపల్లి రమేష్



,స్థానిక వైస్సార్సీపీ నాయకులు ,ప్రజలు ,వాణిజ్యసంస్థలవారు పాల్గొన్నారు.

# పీహెచ్సీలో 132 మందికి వ్యాక్సినేషన్



బెల్లంకొండ: (ప్రజా పాలన) మండలంలోని చంద్రజుపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు 45 సంవత్సరాలు దాటిన వారికి ఐదు సంవత్సరాల లోపు పిల్లల తల్లులకు గురువారం 132 మందికి కోవిషీల్డ్ వ్యాక్సినేషన్ వేయడం జరిగిందని చంద్రాజుపాలెం పి హెచ్ సి వైద్యులు డాక్టర్ వి.ప్రదీప్ తెలిపారు ఈ వ్యాక్సినేషన్ పక్రియ నిరంతరం కొనసాగుతుందని వ్యాక్సిన్ తీసుకున్నా వారందరూ డాక్టర్ సలహాలు సూచనలు మేరకు పాటించి తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు అపోహలు లేకుండా అర్హత కల లబ్ధిదారులందరూ వ్యాక్సిన్ వేయించుకోవాలన్నారు వ్యాక్సినేషన్ కు వచ్చే వారందరూ కరోనా నిబంధనలను పాటించాలన్నారు ఈ కార్యక్రమంలో మండల విస్తరణాధికారి శిఖా శాంసన్. హెల్త్ సూపర్వైజర్ షేక్ బాషా.యం.ఫ్లారెన్స్. మిడ్ లెవల్ హెల్త్ ప్రొవైడర్స్ శిరీష. జ్యోతి. విజయశాంతి డిజిటల్ అసిస్టెంట్ తదితరులు పాల్గొన్నారు

# కాకాని వద్ద నిర్మాణంలో ఉన్న జేఎన్టీయూ
# కళాశాల పనులు పరిశీలించిన ఎమ్మెల్యే డా.గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి







నరసరావుపేట, జూన్ 24, ప్రజాపాలన ప్రతినిధి: కాంట్రాక్టర్ పనులు చాలా నాణ్యతతో అన్ని ప్రమాణాలు పాటిస్తూ చేస్తున్నారు.కానీ వేగం పెంచాల్సి ఉంది.టకు కారణాలు తెలుసుకోవటానికి నిర్మాణ ప్రాంతానికి వచ్చాను. పరిపాలనా విభాగ భవనం ప్లాన్ రావటం ఆలస్యం అవుతున్నందున నిర్మాణ పనులు ఆలస్యం అవుతున్నదని తెలిపారు.ప్రిన్సిపల్ సెక్రటరీ సతీష్ చంద్ర తో మరియు చీఫ్ ఇంజినీర్ ఫోన్లో మాట్లాడి పనులు త్వరితగతిన సాగుటకు సహకరించాలని కోరారు.కపూర్ కన్స్ట్రక్షన్ వారితో మాట్లాడి ప్లాన్ త్వరితగతిన అందించాలని కోరారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ నిర్మాణం పూర్తి అయ్యే లోపు మొక్కలు పెరగాలంటే ఇప్పుడే నాటే విదంగా చర్యలు తీసుకుంటామని.కావున దానికి తగిన ప్రణాళిక సిద్ధం చేయాలని ఆదేశించారు.అతి త్వరలో ఈ నిర్మాణాలను పూర్తి చేసి అద్దె భవనంలో ఉన్న ప్రాంగణాన్ని సొంత భవనం లోనికి మార్చుకోవాలని ఆ దిశగా అడుగులు వేస్తున్నామని తెలిపారు. 87 ఎకరాల సువిశాల ప్రాంగణాన్ని జేఎన్టీయూ యూనివర్సిటీ గా నెలకొల్పేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. గతంలో కూడా సీఎం జగన్మోహన్ రెడ్డి ని ఎమ్మెల్యేలు అందరం కలిసి ఎంపీ తో పాటుగా అడగటం వారు సుముకుత వ్యక్తం చేయుడం జరిగిందని తెలిపారు. ప్రకాశం,గుంటూరు,కృష్ణా జిల్లాలకు సంబంధించిన ఈ ప్రాంగణాన్ని యూనివర్సిటీ చేయాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉంది. విద్యాశాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ కూడా సానుకూల దృక్పథం తో వున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ సుబ్బారావు , ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబెర్ మిట్టపల్లి కోటేశ్వరరావు ,కాంట్రాక్టర్ దాణా రెడ్డి , డి ఈ ,ఇతర అధికారులు,నరసరావుపేట మండల అధ్యక్షులు మూరబోయిన శ్రీనివాసరావు , కాకాని సర్పంచ్ వీరయ్య , మాజీ ఎంపిపి శ్రీనివాసరావు , వైసీపీ నాయకులు వంపుగుడి జాన్ , తాళ్ల రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# బిల్లుల పే స్లిప్పులు ఇవ్వాలి



నత్తనపల్లి, జూన్ 24, ప్రజాపాలన ప్రతినిధి: ఉపాధి హామీ పనులు చేస్తున్న కూలీలకు వారాంతంలో వేతనాల చెల్లింపు వివరాలను తెలిపే పేస్లిప్ లు ఇవ్వాలని వ్యవసాయ కార్మిక సంఘం పశ్చిమ గుంటూరు జిల్లా కార్యదర్శి అనుముల లక్ష్మీశ్వర రెడ్డి ఉన్నతాధికారులను డిమాండ్ చేశారు. ఈ రోజు ఆయన సత్తెనపల్లి మండలం నందిగం గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఉపాధిహామీ కూలీలతో మాట్లాడుతూ ఉపాధి హామీ పథకంలో కూలీలకు చెల్లించే వేతనాలను కులాలవారి చెల్లించడానికి ఆయన తప్పు పట్టారు. ఉపాధిహామీ కూలీల మధ్య అనైక్యత సృష్టించడానికే ఈ పద్ధతిని ప్రవేశ పెట్టారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. కూలీలు తాము చేసిన పనికి ఎంత కూలి పడుతుందో తెలియక, పని బాగా చేసే వారికి, పైపైన చేసే వారికి కూడా తేడా లేకుండా పోతుందని కూలీలు ఆవేదన వ్యక్తం చేశారని ఆయన తెలిపారు. కాబట్టి వెంటనే పే స్లిప్పులు ఇవ్వాలని ఆయన ఉన్నతాధికారులను డిమాండ్ చేశారు. కరోనా వల్ల ఉపాధిహామీ కూలీలు చాలా ఇబ్బంది పడుతున్నారని, కుటుంబంలో ఒకరికి వస్తే కరోనా అందరికీ వ్యాపిస్తుందని కుటుంబం మొత్తం ఒకవైపు పని పోవటమే కాక కరోనా వైద్యానికి 50 వేలు పైగా ఖర్చు అవుతుందని, దీని వల్ల వ్యవసాయ కార్మికులు అప్పులు పాలవుతున్నారని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వం కరోనాతో మృతిచెందిన కుటుంబాలకు రుణాల రూపంలో నాలుగు లక్షల రూపాయలు ఇస్తామని చెప్పడాన్ని ఆయన ఆక్షేపించారు. అసలే అప్పుల బాధలో ఉన్న వారికి మళ్ళీ రుణం ఇస్తాననడం సరికాదని, ఇచ్చే మొత్తాన్ని ఉచితంగానే ఇచ్చి కుటుంబాలను ఆదుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి మేడా వెంకటేశ్వర్లు, ఉపాధిహామీ కూలీలు పాల్గొన్నారు.

# ఘనంగా బొద్దులూరి వివాహ వార్షికోత్సవం



పొన్నూరు, ప్రజా పాలన ప్రతినిధి: వైసిపి సీనియర్ నేత, ఆంధ్రప్రదేశ్ తెలంగాణ బొద్దులూరి వారి ప్రధాన కార్యదర్శి బొద్దులూరి రంగారావు వివాహ వార్షికోత్సవం అం గురువారం ఘనంగా జరిగింది. పట్టణంలోని ఆయన స్వగృహానికి చేరుకున్న వైసీపీ శ్రేణులు, బొద్దులూరి కుటుంబ ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఎమ్మెల్యే కిలారి రోశయ్య ఆయనకు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బొద్దులూరి రవి కిషోర్ కరుణశ్రీ, బోడపాటి పద్మజ, శ్రీరామ్ మూర్తి, సిహెచ్ దుర్గాప్రసాద్, శివమ్మ, అనూష తదితరులు పాల్గొన్నారు.

# టాటా ట్రస్ట్‌తో పి అండ్ జి హెల్త్ భాగస్వామ్యం

గుంటూరు,ప్రజాపాలన ప్రతినిధి : ప్రొక్టర్ అండ్ గ్యాంబుల్ హెల్త్ లిమిటెడ్ ప్రధాన కార్పొరేట్ సామాజిక బాధ్యత సెహత్ లో భాగంగా ఆంధ్రప్రదేశ్‌లోని కృష్ణజిల్లాలో మహిళలు, పిల్లల పోషక స్థితిని పెంపొందించే లక్ష్యంతో కొత్త కార్యక్రమం 'యెస్ టు పోషన్' కోసం టాటా ట్రస్ట్‌తో మూడు సంవత్సరాల భాగస్వామ్యాన్ని ప్రకటించింది. పిల్లలలో తక్కువ ఎత్తు, పోషకాహార లోపం, తక్కువ జనన బరువును తగ్గించడానికి, మహిళలు, పిల్లలలో రక్తహీనతను తగ్గించడానికి ప్రభుత్వ 'పోషన్' అభియాన్‌ను ప్రేరేపించింది. ఈ కార్యక్రమాన్ని కృష్ణజిల్లాలోని ఐదు గ్రామాల్లో అమలు చేయనున్నారు. ఈ ప్రక్రియలో సర్వేలు, వృద్ధి పర్యవేక్షణ, వివిధ ఆహార సమూహాలను వారి ఆహారంలో చేర్చడాన్ని ప్రోత్సహించడానికి, పెరటి పండ్లు, కూరగాయల సాగును ప్రోత్సహించడానికి సమగ్ర ప్రవర్తన మార్పు ప్రచారం ఉంటుందని ప్రొక్టర్ అండ్ గ్యాంబుల్ హెల్త్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ మిలింద్ తట్టే తెలిపారు.

# యలమర్రులో దర్శనీయ క్షేత్రంగా వెలుగొందనున్న శ్రీకళ్యాణ వేంకటేశ్వర స్వామి దేవస్థానం



గుడివాడ, ప్రజాపాలన ప్రతినిధి జూన్ 24: కృష్ణాజిల్లా పెదపారుపూడి మండలం యలమర్రు గ్రామంలో రాష్ట్ర పౌరసరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి కొడాలి శ్రీవెంకటేశ్వరరావు (నాని) కుటుంబీకులు నిర్మించిన శ్రీకళ్యాణ వేంకటేశ్వర స్వామి దేవస్థానం దర్శనీయ క్షేత్రంగా వెలుగొందనుంది. యలమర్రు గ్రామ, పరిసర ప్రాంత భక్తులతో నిత్యం పూజలందుకునే విధంగా శ్రీకళ్యాణ వేంకటేశ్వర స్వామి దేవస్థానాన్ని నిర్మించాలనే ధృడ సంకల్పంతో మంత్రి కొడాలి నాని అత్తమామలు యలమంచిలి సాయేశ్వరరావు – చంద్రావతి దంపతులు 2018 జనవరి 10 వ తేదీన శ్రీవేంకటేశ్వర స్వామి ట్రస్టు నెలకొల్పారు. అల్లుడు, కుమార్తె మంత్రి కొడాలి నాని – అనుపమ దంపతులు, కుమారుడు, కోడలు యలమంచిలి వంశీకృష్ణ – సౌజన్య దంపతులు, యార్లగడ్డ సత్యనారాయణ తదితరులతో కలిసి ట్రస్ట్ స్థాపించిన 4 నెలల్లోనే సొంతంగా స్థల సేకరణ పూర్తిచేశారు. 2019 మే 8 వ తేదీన భూప్రోక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. అదే సంవత్సరం జూన్ 20 వ తేదీన శ్రీకళ్యాణ వేంకటేశ్వర స్వామి దేవస్థానం నిర్మాణానికి వైభవంగా శంఖుస్థాపన కార్యక్రమాన్ని జరిపారు. తిరుమల తిరుపతి దేవస్థానం శిల్ప కళాశాల సౌజన్యంతో విగ్రహాలను తేజోమయంగా తీర్చిదిద్దారు. గర్భాలయం, అంతరాలయం, ముఖ మండపం, గరుడాళ్వార్, ధ్వజస్థంభం, శక్తిపీఠం, కాంపౌండ్ వాల్ తదితరాలన్నింటితో రెండేళ్ళ కాలంలోనే సంపూర్ణ దేవాలయంగా రూపుదిద్దుకుంది. ఈ ఆలయంలో ఈ నెల 28 వ తేదీ నుండి 26 వ తేదీ వరకు ప్రతిష్ఠా కార్యక్రమాలను వైభవోపేతంగా నిర్వహిస్తున్నారు. యాజ్ఞీక బ్రహ్మ శ్రీమాన్ చలమచర్ల మురళీకృష్ణమాచార్యులు ఆధ్వర్యంలో ఆలయ స్థపతి పెద్దిరెడ్డి సతీష్, 16 మంది రుత్విక్ లు ప్రతిష్ఠా మహోత్సవ కార్యక్రమాలను జరుపుతున్నారు. ఏక కాలంలో ఆలయ, శిఖర, ధ్వజ, విగ్రహ ప్రతిష్ఠా కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతోంది. ఇలా ఏక కాలంలో చేయడం వల్ల ఆలయం దేదీప్యమానంగా వెలుగొందుతుందనేది అందరి విశ్వాసం. ఈ సందర్భంగా యలమంచిలి సాయేశ్వరరావు మాట్లాడుతూ మంత్రి కొడాలి నాని కుటుంబీకులంతా కలిసి యలమర్రు గ్రామంలో శ్రీకళ్యాణ వేంకటేశ్వర స్వామి దేవస్థానాన్ని నిర్మించాలనే ధృడ సంకల్పంతో ట్రస్టు ఏర్పాటు చేశామని చెప్పారు. కరోనా ఇబ్బందులు ఎదురైనప్పటికీ రెండేళ్ళ కాలంలో సంపూర్ణ ఆలయాన్ని నిర్మించామని, ఏక కాలంలోనే ప్రతిష్ఠలు నిర్వహిస్తున్నామన్నారు. కోవిడ్ –19 ఆంక్షలను దృష్టిలో పెట్టుకుని అతి కొద్దిమందితో ప్రత్యేక నియమాలను పాటిస్తూ ఏకాంతంగానే సేవలు జరుగుతున్నాయని, ఈ విషయాన్ని అందరూ అర్థం చేసుకుని సహకరించాలని కోరారు. శ్రీకళ్యాణ వేంకటేశ్వర స్వామి ఆశీస్సులతో యలమర్రు గ్రామ, పరిసర ప్రాంతాలు, ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని యలమంచిలి సాయేశ్వరరావు ఆకాంక్షించారు.

## మహిళలకు దిశ యాప్ డౌన్లోడ్ పై అవగాహన కార్యక్రమం



బెల్లంకొండ (ప్రజా పాలన)మండల కేంద్రంలో గురువారం వాలంటీర్ మస్తాన్ వలి తన పరిధిలో ఉన్న 50 కుటుంబాలకు ఇంటింటికి తిరిగి దిశ యాప్ గురించి మహిళలకు అవగాహన కార్యక్రమం నిర్వహించాడు బెల్లంకొండ గ్రామ మహిళలు ఎటువంటి ప్రమాదాలు ఆపదలు కలగకుండా దిశ యాప్ డౌన్లోడ్ చేసుకోవాల్సిందిగా తెలియపరుస్తున్నారు. ఈ యాప్ డౌన్‌లోడ్ చేసిన తర్వాత తమ మొబైల్ నెంబర్‌తో లాగిన్ చేయాల్సి ఉంటుందని మీ వ్యక్తిగత సమాచారం, ఎమర్జెన్సీ కాంటాక్ట్స్ లాంటి వివరాలు అప్‌డేట్ చేయాలని ఆపదలో ఉన్నప్పుడు ఈ యాప్ ఓపెన్ చేసి ఎస్ వో ఎస్ బటన్ ప్రెస్ చేస్తే చాలు. యాప్ ఓపెన్ అవుతుందని ఎస్ ఓ ఎస్ బటన్ ప్రెస్ చేసేంత సమయం లేకపోతే ఫోన్‌ని గట్టిగా ఊపినా మీరు ఎక్కడున్నారో లొకేషన్ కంట్రోల్ రూమ్‌కు సమాచారం అందుతుందని అంతేకాక మీరు ఉన్న లొకేషన్ 10 సెకండ్ల వీడియో కూడా కమాండ్ రూమ్‌కు వెళ్తుందని మీరు ఉన్న లొకేషన్ ఆధారంగా దగ్గర్లో అందుబాటులో ఉన్న పోలీస్ రక్షక్ వాహనాలకు, పోలీస్ స్టేషన్లకు సమాచారం అందుతుందని పోలీస్ రక్షక్ వాహనాలు జీపీఎస్ ద్వారా మీరు ఉన్న ప్రాంతానికి చేరుకుంటారన్నరు మీరు ఆపదలో ఉన్నప్పుడు మీ ఎమర్జెన్సీ కాంటాక్ట్‌లో ఉన్న మీ స్నేహితులు, కుటుంబ సభ్యుల నెంబర్లకు కూడా సమాచారం వెళ్తుందని ఈ దిశ యాప్ ను బెల్లంకొండ మహిళలు అందరూ డౌన్లోడ్ చేసుకోవాల్సిందిగా వాలంటీర్ మస్తాన్ వలి కోరుతున్నాడు ఈ కార్యక్రమంలో తోటి వాలంటీర్ వేణు గ్రామ మహిళలు పాల్గొన్నారు.

## పేపర్ ప్యాకింగ్ కు డాబర్ రెడ్ పేస్ట్ గుడ్ బై




విజయవాడ,ప్రజాపాలన ప్రతినిధి : ఆయుర్వేద టూత్ పేస్ట్ బ్రాండ్ డాబర్ రెడ్ పేస్ట్ బయటి కాగిత ప్యాకింగ్ ను తొలగించనున్నట్లు డాబర్ ఇండియా లిమిటెడ్ ఓరల్ కేర్ మార్కెటింగ్ హెడ్ హర్కావాల్ సింగ్ తెలిపారు. ఎన్విరాన్మెంట్ సస్టైనబిలిటీ మార్గంలో ముందుకు సాగనున్నట్లు పేర్కొన్నారు. రిలయన్స్ రిటైల్ సంయుక్త చొరవతో వినూత్న కార్టన్ రహిత పర్యావరణ అనుకూల ప్యాకేజింగ్ కీలకమైన ఆధునిక వాణిజ్య సంస్థలలో విడుదల చేయబడుతోందన్నారు. బయటి ప్యాకింగ్ ను తొలగించడం ద్వారా సేవ్ చేసిన కాగితం చైల్డ్ రైట్స్ అండ్ యు ద్వారా తక్కువ వయస్సు గల పిల్లలకు నోట్ బుక్కులు తయారు చేయడానికి ఉపయోగించనున్నామని పేర్కొన్నారు. డాబర్ రెడ్ పేస్ట్ సీఆర్‌పై తో కలిసి గివ్ అఫ్ ది కార్టన్, గివ్ మీ ఏ ఫ్యూచర్ అనే ప్రత్యేకమైన ప్రచారాన్ని ప్రారంభించామన్నారు.

## వరుస దొంగతనాల దొంగలు అరెస్ట్



వేటపాలెం, జూన్ 24 (ప్రజాపాలన): ఇటీవల వేటపాలెం, చీరాల పరిసర ప్రాంతాల్లో పలు దొంగతనాలకు పాల్పడిన వారిని అరెస్ట్ చేసి వారి వద్ద నుంచి చోరికి గురియైన మొత్తాన్ని రికవరీ చేయడం జరిగిందని వేటపాలెం ఎస్ఐ కె కమలాకర్ అన్నారు. గురువారం స్థానిక పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇటివల కాలంలో జరిగిన వరుస ఇంటి దొంగతనాలు, దుకాణాలలో దోపిడీకి పాల్పడిన వారిని వెంటనే అరెస్ట్ చేసి బాధితులకు న్యాయం చేయాలని ప్రకాశం జిల్లా ఎస్పి సిద్ధార్ద్ కౌశిల్ ఆదేశాల మేరకు చీరాల డిఎస్పి పి శ్రీకాంత్ సూచనల ప్రకారం రూరల్ సిఐ ఎం రోశయ్య నాయకత్వంలో బృందాలుగా ఏర్పడి నిందితులను పట్టుకున్నమన్నారు. ఈ రోజు చోరి కేసుకు సంబందించిన సమాచారం రాగా సిబ్బందితో దేశాయిపేటకు చెందిన బోడపాటి చంద్రరాజు ఇంటిపై దాడి చేసి అతనితో పాటు, సలగల జాషువా, చేగుడి సునీల్ కుమార్ అనే ముగ్గురిని అరెస్ట్ చేసి వారి వద్ద నుంచి సుమారు రూ 5,15,000/– విలువ చేసే 163 కిలోల పట్టును, 25,000/– విలువ చేసే సిగిరెట్ బాక్సులను రికవరీ చేసామాని వెల్లడించారు. ఈ చోరి చేధించడానికి తనతో పాటు కృషి చేసిన సిబ్బంది హెచ్.సి తన్నీరు శీను, అచ్చయ్య, ఎం.డి కాసీం, పిసి వెంకటేశ్వర్లు, రవి, అలెగ్జాండర్, హోం గార్డ్ నారపరెడ్డి లను ప్రకాశం జిల్లా ఎస్పి సిద్ధార్థ కౌశల్ అభినందించారు.




# స్నేహా గ్రూప్ ఆఫ్ ఆర్గనైజేషన్స్

www.snehaclub.org
www.snehanews.com
www.ambedkartv.org
www.ambedkarrajaneethi.com

మిత్రులారా !

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ గారి 1956 మార్చ్ 18 నాటి ఆగ్రా ప్రసంగం మరియు ఎకనమిక్ విజన్ స్ఫూర్తి తో, వారి ఆశయాల సాధనకు తన వంతు బాధ్యతగా 2001 లో డాక్టర్ కటికల శివ భాగ్యారావు IRS గారు ప్రభుత్వ ఉద్యోగం చేస్తూనే తన పే బ్యాక్ టు సొసైటీ దృక్పథంతో స్నేహా క్లబ్ ను మొదలు పెట్టి రెండు రాష్ట్రాల్లో ఉన్న సుమారు 2 లక్షల మంది బహుజనులు ఆచరణాత్మక అంబేద్కరిజం వైపు నడిచే విధంగా ఉత్సాహపరిచారు. ఈ 20 సంవత్సరాల్లో సుమారు12 కోట్ల విరాళాలతో 17 లక్షల మందికి ప్రత్యక్షంగా విద్యాభివృద్ధికి సహాయ పడి 3 వేల మంది ఉద్యోగాలు పొందేలా కృషి చేసింది. 2001లో స్నేహా క్లబ్ తో మొదలై 2020 వరకు 16 సంస్థలు గా ఎదిగి పారదర్శకంగా దిగ్విజయంగా నడుస్తున్నాయి. బహుజనులఅభివృద్ధే అంబేద్కరిజం. అంబేద్కరిజాన్ని కాంక్షించే ప్రతి ఒక్కరూ ఈ దిగువ తెలిపిన సంస్థల్లో స్వచ్ఛందంగా సభ్యులుగా గానీ సపోర్టర్స్ గా గానీ చేరడానికి ఇదే మా ఆహ్వానం.

1. స్నేహా క్లబ్: మనల్ని మనం గౌరవించుకుంటూ ఏ ఇతర కులాన్ని గానీ, మతాన్ని గానీ, వ్యక్తిని గానీ అగౌరవ పరచకుండా /కించపరచకుండా డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ గారు చెప్పిన పే బ్యాక్ టు సొసైటీ కి కృషి చేయడం.
2. స్నేహా మ్యారేజ్ బ్యూరో: మానవ సంబంధాలు ఆర్థిక సంబంధాల మీదే ఆధారపడుతున్న ఈ సమాజంలో తక్కువ ఖర్చుతో స్నేహా సభ్యులకు మరియు ఇతరులకు వివాహ సంబంధ బాంధవ్యాలను పరిచయం చేయడం. వివాహం నిశ్చయము అయ్యాక ఆయా కుటుంబాలు హాస్టల్ విద్యార్థులకు / పేద విద్యార్థులకు పుస్తకాలు గానీ, మంచి ఆహారాన్ని అందించేలా చూడడం.
3. స్నేహా వాణి: స్నేహా క్లబ్ నిర్వహించే సేవా కార్యక్రమాలను మరియు సభ్యులకు సంబంధించిన కవితలు, గేయాలు ప్రచురించి సాహిత్యం వైపు, సేవ వైపు ప్రోత్సహించడం కోసం ప్రారంభించిన తెలుగు మాసపత్రిక.
4. స్నేహా మ్యాక్స్: ప్రజల నుంచి అధిక వడ్డీకి అంటే 12 % నుండి 16% వరకు డిపాజిట్లు సేకరించి పేద ప్రజలకు అదే వడ్డీ రేటుతో అప్పులు ఇచ్చి వారి ఆర్థిక అభివృద్ధికి సహకరించడం.
5. స్నేహా స్ఫూర్తి చిట్ ఫండ్స్ : సభ్యులకు ఇచ్చే లాభాలను సభ్యులకు ఇస్తూ కంపెనీకి వచ్చే లాభాలను సేవా కార్యక్రమాలకు వాడుతున్న ప్రపంచ ఏకైక సంస్థ.
6. స్నేహా టీవీ : వికేంద్రీకరణ పద్ధతిలో ప్రతి ఒక్కరినీ మీడియా అధిపతులుగా చేసి ప్రజల పక్షాన నిలుస్తున్న ఏకైక టీవీ ఛానల్.
7. ప్రజాపాలన: విలేకరులను ఆయా ప్రాంతాలలో వికేంద్రీకరణ పద్ధతిలో పత్రికాధిపతులుగా చేయాలనే సంకల్పంతో ప్రారంభించిన తెలుగు దిన పత్రిక.
8. అంబేద్కర్ టీవీ ( మాస్టర్ కీ టీవీ ఛానల్) : ప్రపంచంలో మొట్టమొదటి సారిగ వికేంద్రీకరణ పద్ధతిలో ప్రత్యేకంగా బహుజనుల సమస్యల మీద ఏర్పాటు చేస్తూ ప్రతి బహుజనుడిని భాగస్వామిని చేస్తున్న ఏకైక మీడియా సంస్థ.
9. రైతు ఉత్పత్తి సంస్థ ( ఫార్మర్స్ ప్రొడక్ట్స్ కంపెనీ): చిన్న, సన్నకారు రైతులయిన బహుజనులకు నాణ్యమైన విత్తనాలను, ఎరువులను సరసమైన ధరలకే అందించి వారి ఉత్పత్తులను గిట్టుబాటు ధరలకే అందేలా చేయడం.
10. మెర్కాన్ ఇండియా: సభ్యులందరికి డిస్కౌంట్ ధరలకే మెడిసిన్స్, ఇతర వైద్య సేవలను వారి ఇంటివద్దకే ( డోర్ స్టెప్ ) అందించడం.
11. 9స్టార్ ప్రొడక్ట్స్: నాణ్యమైన పచ్చళ్ళు మరియు ఇతర ఆహార ఉత్పత్తులను ఆన్ లైన్ లో బుక్ చేసుకుంటే సరసమైన ధరలకే అందించబడును.
12. మై డాక్టర్ ఛాయిస్: తెలుగు రాష్ట్రాలలో గల డాక్టర్లను అందరినీ వారి వారి విభాగాల వారిగా ఆయా ప్రాంతాల వారిగా డాక్టర్స్ వివరాలను వెబ్ సైట్ లో పొందుపరచడం.
13. స్నేహా హౌసింగ్: సభ్యులందరికీ మార్కెట్ ధరకంటే తక్కువ ధరకే ఇళ్లను (హౌసెస్) , ఇళ్ల స్థలాల ( హౌసింగ్ ప్లాట్స్)ను అందించడం.
14. అంబేద్కర్ రాజనీతి మూవ్ మెంట్: బహుజన సమస్యలను డిమాండ్స్ రూపంలో మండల, అసెంబ్లీ, జిల్లా స్థాయిల్లో చర్చా కార్యక్రమాలు నిర్వహించి బహుజనుల్లో అవగాహన కల్పించడం. ఈ డిమాండ్స్ ను ఒప్పుకునే వారిని సభ్యులుగా చేర్చుకుని డిమాండ్స్ సాధన కోసం ప్రభుత్వం మీద ప్రెజర్ గ్రూప్‌గా తయారు కావడం.
15. బహుజన బిజినెస్ పేజెస్ (ఎల్లో పేజెస్): బహుజన సాహిత్యం మీద రచయితలు రాసిన, ముద్రించిన పుస్తకాలు, బహుజనులు తయారు చేసిన వస్తువులు, బహుజనుల హీరోల , బహుజన డాక్టర్స్, లాయర్స్, బిల్డర్స్, ఆర్కిటెక్ట్, ఆర్టిస్ట్స్ సేవల వివరాలు, ఎన్జీవోలు, ప్రభుత్వ జీవో లు తదితర అంశాలను వెబ్ సైట్ లో పొందుపరచడం.
16. బహుజన బజార్: బహుజన సాహిత్యాన్ని కోరుకునే ప్రతి ఒక్కరికి వారి ఇంటికే చేర్చాలనే సంకల్పంతో అమెజాన్, ఫ్లిప్ కార్ట్ లాగా బహుజన సాహిత్యాన్ని ఆన్ లైన్ లో బుక్ చేసుకుంటే వారికి చేర్చడం. అదే విధంగా బహుజనులు తయారు చేసే ప్రొడక్ట్స్ ను బహుజనులు సపోర్ట్ చేసుకుంటే బహుజన వ్యాపారుల అభివృద్ధితో పాటు బహుజనుల ఐక్యత దేశాభివృద్ధి సాధించవచ్చు.

స్నేహా గ్రూప్ ఆఫ్ ఆర్గనైజేషన్స్

www.bahujanabusinesspages.com www.bahujanabazar.in

ప్రజాపాలన

సంపాదకీయం

శుక్రవారం 25, జూన్ 2021

# మాయా 'ఉద్యోగ విప్లవం'!

ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన రెండేళ్ల తర్వాత ఎట్టకేలకు నిరుద్యోగులు ఎదురు చూస్తున్న జాబ్ క్యాలండర్‌ను ప్రకటించారు. ఇది హర్షణీయమే. కానీ మన రాష్ట్రంలో ప్రతి ఏటా 3 లక్షల మంది డిగ్రీ పట్టాలు పుచ్చుకుని నిరుద్యోగ సైన్యంలో చేరిపోతున్నారు. ముఖ్యమంత్రి పాలన పగ్గాలు చేపట్టిన ఈ రెండేళ్లలోనూ మరో 6 లక్షల మంది నిరుద్యోగులు క్యూలో నిలబడి ఉన్నారు. ఈ పరిస్థితిలో శుక్రవారం నాడు ముఖ్యమంత్రి ప్రకటించిన 'జాబ్ క్యాలండర్ ' వివరాలను చూసి నిరుద్యోగులు విస్తుపోయారు. చంద్రబాబు హయాంలో ఏర్పడిన 2.30లక్షల ఉద్యోగాల ఖాళీలను అధికారంలోకి వచ్చిన వెంటనే భర్తీ చేస్తామని వైసీపీ మ్యానిఫెస్టోలో ప్రకటించి, రెండేళ్ళు మిన్నకుండి ఇప్పుడు కేవలం 10,143 ఉద్యోగాలకు నోటిఫికేషన్ ఇస్తామని చేసిన ప్రకటనతో నిరుద్యోగ యువతలో ఆగ్రహం కట్టలు తెంచుకుంటోంది. నిరుద్యోగుల్లో అసంతృప్తిని దృష్టిలో ఉంచుకొని మరో జాబ్ క్యాలండర్‌ను ప్రకటించాలన్న ఆలోచనతో ముఖ్యమంత్రి కార్యాలయం ఉన్నట్టు మీడియాలో వార్తలు వస్తున్నాయి. వాస్తవంగా ముఖ్యమంత్రి ప్రకటించిన ఉద్యోగాలలో ఏవీ కొత్త ఉద్యోగాలు కావు. రాష్ట్ర ప్రభుత్వ పరిధిలో ఉన్న నిజమైన ఖాళీల భర్తీకి ఒక్క పోస్టుకు కూడా నోటిఫికేషన్ ఇవ్వలేదు. తాము అధికారంలోకి వచ్చిన నాలుగు నెలల్లో 1.22 లక్షల ఉద్యోగాలు భర్తీ చేశామని, రెండేళ్లలో 6,03,756 ఉద్యోగాలు భర్తీ చేశామని శుక్రవారం ముఖ్యమంత్రి చేసిన ప్రకటన హాస్యాస్పదం. ముఖ్యమంత్రి ప్రకటించిన ఉద్యోగాలలో 1965 సిసిఏ రూల్స్ వర్తించే ఉద్యోగాలు ఎన్ని? రెగ్యులర్ కాదనుకుంటే కనీసం కాంట్రాక్టు లేబర్ చట్టం వర్తించే ఉద్యోగాలు ఎన్ని? అదయినా ప్రకటన చేసి ఉంటే అర్థమయ్యేది. 1,84,264 రెగ్యులర్ ఉద్యోగాలు ఇచ్చామని ముఖ్యమంత్రి ప్రకటన చేశారు. ఇందులో ప్రధాన భాగం గ్రామ, వార్డు సచివాలయాలకు చెందిన వారే ఉన్నారు. 1,21,518 మందిగా ఉన్న వీరిలో ఏ ఒక్కరికీ జీతంతో పాటు ఏ అలవెన్సులూ లేవు. కేవలం 15 వేల రూపాయల జీతాలిస్తూ వీరిని రెగ్యులర్ ఉద్యోగాల ఖాతాలో చూపుతున్నారు. అవుట్ సోర్సింగ్ విభాగంలో 3,99,791 ఉద్యోగాలను భర్తీ చేశామని ముఖ్యమంత్రి ప్రకటించారు. ఇందులో ప్రథమ తాంబూలం వాలంటీర్ల వ్యవస్థకే ఇవ్వాలి. 2,59,565 మందిని కేవలం 5 వేల రూపాయల గౌరవ వేతనంతో నియమించిన ముఖ్యమంత్రి వీరిని ప్రభుత్వ ఉద్యోగులుగా చూపుతూ బడాయి పోతున్నారు. 5 వేల గౌరవ వేతనం మినహా వీరికి ఇఎస్ఐ, పిఎఫ్, గ్రాట్యుటి, బోనస్ వంటివేవీ వర్తింప చేయలేదు. చట్టప్రకారం ఇవన్నీ తప్పని సరి అయినా, ప్రభుత్వం తప్పుడు పద్ధతిలో వాలంటీర్లతో వెట్టిచాకిరీ చేయించుకుంటున్నది. ఆర్‌టిసిలో 51వేల ఉద్యోగాలు ఇచ్చినట్టు చెప్పారు. ముఖ్యమంత్రి అధికారంలోకి రాకముందు నుంచే ఏళ్ల తరబడి పనిచేస్తున్న వారిని, ప్రజా రవాణా విభాగంలోకి విలీనం చేసుకొని వారికి ఉద్యోగాలు ఇచ్చినట్టు ప్రకటన చేసుకోవటం హాస్యాస్పదంగా ఉంది. అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులను 95 వేల మందిని 'ఆప్కాస్'లో విలీనం చేసి కొత్త ఉద్యోగాల కింద చూపుతున్నారు. వాస్తవంగా వీరందరినీ అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లో రెగ్యులర్ చేస్తామన్నారు. కానీ ఆ హామీ మరిచి 'ఆప్కాస్' లో విలీనం చేయటవే ఘనకార్యంగా చెబుతున్నారు. విలీనం తర్వాత నెలల తరబడి జీతాలు లేక కార్మికులు నెత్తీ నోరూ బాదుకుంటున్నారు. కరోనా కాలంలో తాత్కాలికంగా ఆరు నెలల ఉద్యోగాల పేరుతో తీసుకున్న కార్మికులకు నేటికీ మొదటి వేవ్ వేతనాలే పెండింగ్‌లో ఉన్నాయి. రెండవ వేవ్‌లోనూ వీరి సమస్యలు పరిష్కారం కాలేదు. తాత్కాలిక ఉద్యోగాల పేరుతో తీసుకున్న వీటిని కూడా 'ఉద్యోగ విప్లవం'లో భాగంగా చూపారు. ఎంతకాలం ఉంచుతారో తెలియని ఈ ఉద్యోగాలు భర్తీ చేసిన పోస్టులు ఎలా అవుతాయి. ప్రభుత్వం తీరు 'నవ్విపోదురు గాక నాకేటి సిగ్గు' అన్న చందంగా తయారయింది. ఆసుపత్రుల్లో పనిచేసే పారిశుద్ధ్య కార్మికులకు నెలల తరబడి వేతనాలు పెండింగులో ఉన్నాయి. కరోనా కాలంలో సైతం ప్రాణాలకు తెగించి, రక్షణ పరికరాలు లేకపోయినా విధులు నిర్వర్తించారు. ఇచ్చే చాలీచాలని కనీస వేతనమైనా ప్రతి నెలా వస్తుందా అంటే అదీ లేదు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికుల పరిస్థితి దయనీయంగా వుంది. వీరికి 8వేల రూపాయలు వేతనం ఇస్తుండగా 16 వేల రూపాయలు వేతనం ఇస్తున్నామని ప్రభుత్వమే స్వయంగా అబద్ధాలు ప్రచారం చేయటం అన్యాయం. అక్టోబరు 26, 2019న నాటి మెడికల్ అండ్ హెల్త్ ప్రిన్సిపల్ కార్యదర్శి కె.ఎస్.జవహర్ రెడ్డి పేరుతో జి.ఓ.ఆర్.టి.నెం.549ని విడుదల చేశారు. 8 నెలలు కావస్తున్నా ఈ జి.ఓ.అమలు కాలేదు. అమలు చేయమని కార్మికులు ఈ 8 నెలల కాలంలో పలుమార్లు ఆందోళనలు చేపట్టినా పట్టించుకోని ప్రభుత్వం 16 వేల వేతనం అమలు చేస్తున్నట్టు నిర్లజ్జగా ప్రకటించుకుంటోంది. వైసీపీ తన ఎన్నికల మ్యానిఫెస్టోలో ప్రత్యేక హోదా సాధించి ఉద్యోగాల విప్లవాన్ని తీసుకొస్తామని ప్రకటించింది. తర్వాత హోదా తీసుకురాలేమని చేతులెత్తేసారు. వాలంటీర్లకు మెరుగైన ఉద్యోగాలు వచ్చేవరకు ప్రజలకు సేవ చేస్తారు, గౌరవ వేతనం పొందుతారని పేర్కొని ఇప్పుడు వాటినే ప్రభుత్వ ఉద్యోగాల కింద జమకట్టి ప్రచారం చేస్తున్నారు. అన్ని పనులకు వాలంటీర్ల వ్యవస్థను కేంద్రంగా చేసుకొని వెట్టిచాకిరీ చేయిస్తున్నారు. అంగన్‌వాడీ, సంఘమిత్రలు, ఆశావర్కర్లు వంటి స్కీం వర్కర్లకు వేతనాలు పెంచినట్టు చెప్పుకొచ్చారు. వాస్తవంగా కేంద్ర ప్రభుత్వం వీరికి ఎప్పుడో పెంచిన వేతనాలను అమలుపరచమని స్కీం వర్కర్లు పెద్దఎత్తున పోరాడారు. ఇప్పటికీ పోరాడుతున్నారు. కేంద్రప్రభుత్వం పెంచిన వేతనం అమలు పరచటం మినహా రాష్ట్ర ప్రభుత్వం ఏమైనా పెంచిందా? పెంచకపోగా తావే పెంచినట్టుగా ఫోజు పెట్టడం ఎంతవరకు సమంజసం. ఏపీ లోని పరిశ్రమల్లో 75 శాతం ఉద్యోగాలను స్థానికులకే ఇస్తామని ప్రకటించారు. రెండేళ్ళలో ఎన్ని ఉద్యోగాలు ఇలా స్థానికులకు ఇచ్చారో మాత్రం ప్రకటించలేదు. రాష్ట్రంలో పన్నెండు చోట్ల ఎన్‌ఇజడ్‌లు నడుస్తున్నాయి. కానీ స్థానికులకు 75 శాతం ఉద్యోగాలు అన్న నియమం ఎక్కడా అమలు కావటం లేదు. రాష్ట్రంలో సహజ సంపద, బ్రహ్మాండమైన వనరులున్నా ఉపయోగించుకోవటం చేతకాక, ప్రైవేటు పరిశ్రమలలో యజమానులకు అనుకూలంగా వ్యవహరిస్తూ, మాటలు ఒక రకంగా చేతలు మరో రకంగా వ్యవహరిస్తూ ప్రభుత్వం అపహాస్యం పాలవుతున్నది. భర్తీ చేయాల్సిన ఉద్యోగాలు 10,143 పోస్టులేనా? తిరుమలతిరుపతి దేవస్థానంలో ఖాళీగా ఉన్న 8వేల పోస్టుల గురించి ఎందుకు ప్రకటనలో పేర్కొనలేదు. విద్యా విధానంలో మార్పులు తెస్తామంటున్నారు. 25 వేల టీచర్ పోస్టులు ఖాళీల గురించి ప్రస్తావించరు. యూనివర్శిటీలలో 2013 నుంచి 2 వేలకు పైగా టీచింగ్ పోస్టులు కోర్టు కేసులతో నింపకుండా ఆపారు. వీటిని ఎలా, ఎప్పుడు భర్తీ చేస్తారు. పోలీసు విభాగంలో 8వేల పోస్టులు ఖాళీలు పెట్టుకొని 450 ఖాళీలనే ప్రకటించటంలో ఆంతర్యం ఏమిటి? గ్రూప్1, 2లలో 36 పోస్టులే ఖాళీలు చూపారు. ఎపిపిఎస్‌సి పరిధిలో ఖాళీగా ఉన్న 2 వేల పోస్టులను ఎప్పుడు భర్తీ చేస్తారు? ఎన్నో ఆశలు పెట్టుకొని ఈ పోస్టుల కోసం ప్రిపేర్ అవుతున్న నిరుద్యోగ యువకులు వయసు మీరుతుందన్న ఆందోళనలో ఉంటే 36 పోస్టులే ఉన్నాయని ప్రభుత్వం ప్రకటించడం న్యాయమా!? గ్రూప్ 1, 2 పోస్టులకు ఐదారు లక్షల మంది కనీసంగా దరఖాస్తు చేసుకుంటారు. కోట్లాది రూపాయల ఆదాయం దరఖాస్తుల అమ్మకం ద్వారానే వస్తుంది. వాస్తవం ఇది కాగా, 2 వేల పోస్టులు పక్కన పెట్టి 36 ప్రకటించటం వెనుక కారణాలు ఏమిటని నిరుద్యోగులు ప్రశ్నిస్తున్నారు. గవర్నమెంటు కాంట్రాక్టులు అన్నీ నిరుద్యోగ యువతకే ఇచ్చేట్టుగా చట్టాన్ని తెస్తామన్నారు. ఇప్పటివరకు ఎంతమంది నిరుద్యోగులకు కాంట్రాక్టులు ఇచ్చారో ప్రభుత్వం చెప్పలేదు. పెరుగుతున్న నిరుద్యోగుల సంఖ్యను, వారిలో వయసు మీరిపోతున్నదన్న ఆందోళనను ప్రభుత్వం పట్టించుకోవాలి. ఇచ్చిన హామీలకు కట్టుబడి వ్యవహరించాలి.

# జి-7 దేశాలు వేసిన ముష్టి

వ్యాక్సిన్ ల తయారీపై పేటెంటు నిబంధనల సడలింపుకు అనుమతిస్తే మొత్తం పేద, మధ్య తరహా దేశాలలోని ప్రజలందరికీ వ్యాక్సిన్ అందించడానికి 650 కోట్ల డాలర్లు సరిపోతాయని, అదే నిబంధనలను సడలించకపోతే 8000 కోట్ల డాలర్లు అవసరం అవుతాయని ఆక్స్‌ఫామ్ లెక్క వేసింది. అంటే పేటెంటు నిబంధనలను అడ్డం పెట్టుకుని కార్పొరేట్ సంస్థలు ఏకంగా 7400 కోట్ల డాలర్ల దోపిడీ చేస్తాయన్నమాట! ఇంకో విధంగా చెప్పాలంటే ప్రజానీకానికి వ్యాక్సిన్ అందించడానికి అయ్యే ఖర్చులో 90 శాతం పేటెంటు హక్కులున్న కార్పొరేట్ కంపెనీలకే సమర్పించుకోవాలి.

ఇటీవలే ముగిసిన శిఖరాగ్ర సమావేశాలలో 'అభివృద్ధి చెందుతున్న' దేశాల ప్రజల కోసం 100 కోట్ల డోసుల కరోనా వ్యాక్సిన్ లను విరాళంగా ఇవ్వనున్నట్లు జి-7 దేశాలు ప్రకటించాయి. అమెరికా 50 కోట్లు, బ్రిటన్ 10 కోట్లు, తక్కిన దేశాలు- ఇటలీ, జపాన్, ఫ్రాన్స్, జర్మనీ, కెనడా-తక్కిన 40 కోట్ల డోసులు ఇస్తాయి.

100 కోట్ల డోసులు అంటే వినడానికి చాలా ఎక్కువగా అనిపిస్తుంది కాని...ప్రపంచం ముందున్న అవసరంతో పోల్చితే ఇది చాలా తక్కువ. ఈ 7 సంపన్న దేశాలూ తమ దేశాల ప్రజలకు రెండేసి డోసులు ఇచ్చాక ఆపైన అదనంగా తమ వద్ద పోగేసుకున్న వ్యాక్సిన్ నిల్వలతో పోల్చినా తక్కువే. అందుకే అంతర్జాతీయంగా అనేక పౌర సంస్థలు జి-7 దేశాల ప్రకటనను ఒక పబ్లిసిటీ స్టంటుగా అభివర్ణించాయి.

ప్రస్తుతం ప్రపంచం మొత్తం మీద వ్యాక్సిన్ లు అందకుండా ఉన్న జనాభా 680 కోట్లు. వీరందరికీ 1360 కోట్ల డోసుల వ్యాక్సిన్ లు అవసరం. అందులో జి-7 దేశాలు ఇస్తామని ప్రకటించింది 100 కోట్లు. ఇది కేవలం 7.4 శాతం మాత్రమే. మొత్తం ప్రపంచ అవసరంలో అభివృద్ధి చెందుతున్న దేశాల అవసరం మాత్రమే లెక్క వేసినా అది 1000 కోట్ల డోసులు ఉంటుంది. అందులో జి-7 ఇస్తున్నది 10 శాతమే అవుతుంది.

ఈ సంపన్న దేశాలు గణనీయమైన మోతాదులో వ్యాక్సిన్ స్టాకులను కొని తమ వద్ద నిల్వ చేసుకున్నాయి. ఉదాహరణకు బ్రిటన్ ను తీసుకోండి. ఆ దేశ జనాభా 6 కోట్ల 80 లక్షలు. కాని ఆ దేశం 50 కోట్ల డోసులను కొని నిల్వ చేసుకుంది. అక్కడి ప్రజలందరికీ కావలసినది 13 కోట్ల 60 లక్షల డోసులు మాత్రమే. తక్కిన 36 కోట్ల 40 లక్షల డోసులు అదనంగా నిల్వ చేసుకుంది. అందులోంచి ఇప్పుడు విరాళంగా ప్రకటించినది కేవలం 10 కోట్ల డోసులు. తమ నిల్వల్లో అది కేవలం 27 శాతం అవుతుంది. ఇంకా 73 శాతం నిలవ ఉంచుకుంటున్నది దేనికోసమో అర్థం కావడంలేదు. పోనీ, ఈ కరోనా మహమ్మారి ఇంకా మళ్ళీ, మళ్ళీ వస్తుందని అనుకుంటున్నాం కాబట్టి (ఇవే వ్యాక్సిన్ లు తరువాయి విడతలలో కూడా ఇదే సామర్థ్యంతో వ్యాధి నిరోధానికి తోడ్పడతాయని అనుకున్నా), మళ్ళీ ఆ దేశ జనాభా అంతటికీ మరో రెండేసి డోసులు వ్యాక్సిన్ లు వేయడానికి ఇంకో 13 కోట్ల 60 లక్షల డోసులు నిల్వ ఉంచుకుంటే చాలు. కాని ఆ దేశం దగ్గర తమ జనాభాకి మరో మూడు సార్లు వ్యాక్సిన్ వేయడానికి సరిపడా నిల్వలు ఉన్నాయి. అమెరికా, ఇతర జి-7 దేశాలలో పరిస్థితి కూడా ఇదే విధంగా ఉంది.


ఇప్పుడు విరాళంగా ప్రకటించిన వ్యాక్సిన్‌లు ఒకే విడతలో ఇవ్వబోవడం లేదు. వచ్చే ఏడాది జూన్-జూలై వరకూ తడవ తడవలుగా ఇవ్వనున్నారు. ఆసియా, ఆఫ్రికా, లాటిన్ అమెరికా దేశాల ప్రజలు ఇప్పుడు చాలా దుర్భరమైన పరిస్థితుల్లో ఈ రెండో విడత కోవిడ్ తాకిడిని ఎదుర్కొంటున్నారు. వీరికి జి-7 దేశాలిచ్చే వ్యాక్సిన్ లు ఒక్కసారే అన్నీ వచ్చి ఆదుకునే సరిస్థితి లేదు. ఆ వ్యాక్సిన్ లు అన్నీ వచ్చేలోపు మరెన్నో పదుల లక్షల ప్రాణాలు పోయే ప్రమాదం ఉంది.

మొత్తం ప్రపంచ అవసరాలతో పోల్చితే జి-7 దేశాలు ఇచ్చే వ్యాక్సిన్ విరాళం తక్కువే కావొచ్చు కాని, వాటి విలువ డబ్బు రూపంలో లెక్క వేస్తే చాలా ఎక్కువ ఉంటుంది అనేవారున్నారు. అదీ చూద్దాం. వ్యాక్సిన్ ల ధరలలో చాలా హెచ్చు, తగ్గులున్నాయి. ఏయే వ్యాక్సిన్ లను జి-7 దేశాలు ఇవ్వనున్నాయో ఇంకా వివరాలు తెలియవు. కోవిషీల్డ్ వ్యాక్సిన్‌ను ఒక డోసు 3 డాలర్ల చొప్పున యూరోపియన్ యూనియన్ కొంటున్నది. అమెరికా ఇవ్వనున్న ఫైజర్ వ్యాక్సిన్ ఖరీదు ఎక్కువ. ఒక డోసుకు 20 డాలర్ల రేటు అనుకుంటే అప్పుడు అమెరికా చేసే సహాయం ధన రూపంలో 1000 కోట్ల డాలర్లు అవుతుంది. ఇది అమెరికా జిడిపిలో కేవలం 0.05 శాతం మాత్రమే. అందుచేత ధన రూపంలో లెక్క వేసినా జి-7 దేశాలు హీనమైన ముష్టి వేశాయనే అనుకోవాలి.

ఈ సమావేశాల్లో జి-7 దేశాలు వ్యాక్సిన్ పేటెంట్లపై ఉన్న నిబంధనలను తాత్కాలికంగా తొలగించాలన్న డిమాండుపై చర్చ జరపలేదన్న విషయం మరుగున పడింది. వారందించనున్న సహాయం విషయంలో ఆ దేశాలపై కురుస్తున్న ప్రశంసల జల్లు ఈ వాస్తవాన్ని వెలుగు లోకి రానివ్వకుండా అడ్డుపడుతోంది. పేటెంటు నిబంధనలను సడలించేందుకు ఆ సమావేశాలలో నిర్ణయించి వుంటే దాని వలన జరిగే ఉపకారం ఈ 100 కోట్ల డోసుల వ్యాక్సిన్ విరాళం కన్నా ఎంతో ఎక్కువగా ఉండేది.

తక్కిన దేశాలను పక్కన పెట్టినా, ఈ సమావేశానికి ఆతిథ్యం ఇచ్చిన బ్రిటన్ దేశమైనా పేటెంటు నిబంధనల సడలింపుకు అంగీకరించలేదు. సార్వత్రిక వ్యాక్సినేషన్ గురించి అందరికన్నా ఎక్కువ గట్టిగా మాట్లాడుతున్నది ఆ దేశ ప్రధానే. కాని పేటెంటు నిబంధనలను సడలించేందుకు మాత్రం వ్యతిరేకంగా వున్నారంటే ఆ ప్రభుత్వం బూర్జువా వర్గ ప్రయోజనాల కోసం ఎంత తాపత్రయ పడుతోందో అర్థం అవుతున్నది. ఇప్పుడు ప్రపంచ వ్యాప్తంగా కరోనా వ్యాక్సిన్ ల కొరత ఎంత ఎక్కువ కాలంపాటు కొనసాగితే అంత ఎక్కువ లాభాలు పెట్టుబడిదారులకు చేకూరుతాయి.

ఉదాహరణకు మోడర్నా వ్యవహారమే చూడండి. కోవిడ్ వ్యాక్సిన్ ను పరిశోధించి ఉత్పత్తి విధానం కనుగొనడానికి అమెరికన్ ప్రభుత్వం ఆ సంస్థకు 600 కోట్ల డాలర్లు చెల్లించింది. ప్రతిఫలంగా మోడర్నా అమెరికన్ ప్రభుత్వానికి ఒక్కో డోసునూ 15 డాలర్లకు అమ్మింది



(ఆస్ట్రాజెనెకా వ్యాక్సిన్ కేవలం 3 నుండి 4 డాలర్లకే వస్తుంది. అదే ఫైజర్ అయితే 19.5 డాలర్లు). నామమాత్రపు లాభం కలుపుకుని ఒక్కో డోసుకూ మోడర్నా 15 డాలర్లు నిర్ణయించిందని వాదన కోసం ఒప్పుకుందాం. ఇప్పుడు మోడర్నా సంస్థ సిఇవో స్టీఫాన్ బాన్సెల్ ఇతర దేశాలకు తన వ్యాక్సిన్ అమ్మాలంటే 'న్యాయమైన ధర' 25 నుండి 37 డాలర్ల మధ్య ఇవ్వాల్సిందే అంటున్నాడు. అమెరికన్ ప్రభుత్వానికి ఇచ్చినట్టే 15 డాలర్ల రేటుకి ఇవ్వడానికి సిద్ధంగా లేడు. వ్యాక్సిన్ పరిశోధనకు అమెరికన్ ప్రభుత్వం పెట్టుబడి పెట్టినప్పుడు దానిని కూడా మోడర్నా సంస్థ తన ఖర్చులో భాగంగా చూపించి లాభాలు పిండుకోవాలనుకోవడం ఎంతవరకూ సమర్థనీయం? ఇటువంటి లాభాల వేటలో కార్పొరేట్ సంస్థలు ఉన్నాయి గనుకనే మోడర్నా సంస్థ షేరు విలువ గత ఏడాది మార్చి నుండి ఈ ఏడాది ఏప్రిల్ మధ్యలో అమాంతం 6 రెట్లు పెరిగిపోయింది. ఆ సంస్థ సిఇవో ఆస్థులు 550 కోట్ల డాలర్ల మేరకు పెరిగాయి. ఒక్క మోడర్నా యే కాదు, వ్యాక్సిన్ తయారీలో ఉన్న ఇతర కార్పొరేట్లూ ఇదే విధంగా లాభాలు పిండుతున్నాయి. వ్యాక్సిన్ ల కొరత ఉన్నంత వరకే వాటికి ఆ లాభాలు వస్తాయి.

వ్యాక్సిన్ ల తయారీపై పేటెంటు నిబంధనల సడలింపుకు అనుమతిస్తే మొత్తం పేద, మధ్య తరహా దేశాలలోని ప్రజలందరికీ వ్యాక్సిన్ అందించడానికి 650 కోట్ల డాలర్లు సరిపోతాయని, అదే నిబంధనలను సడలించకపోతే 8000 కోట్ల డాలర్లు అవసరం అవుతాయని ఆక్స్‌ఫామ్ లెక్క వేసింది. అంటే పేటెంటు నిబంధనలను అడ్డం పెట్టుకుని కార్పొరేట్ సంస్థలు ఏకంగా 7400 కోట్ల డాలర్ల దోపిడీ చేస్తాయన్నమాట! ఇంకో విధంగా చెప్పాలంటే ప్రజానీకానికి వ్యాక్సిన్ అందించడానికి అయ్యే ఖర్చులో 90 శాతం పేటెంటు హక్కులున్న కార్పొరేట్ కంపెనీలకే సమర్పించుకోవాలి.

అటువంటి దోపిడీ హక్కును పరిరక్షించడానికే బూర్జువా ప్రభుత్వాలన్నీ కంకణం కట్టుకున్నాయి. కొన్ని ప్రభుత్వాలు డబ్ల్యుటివో లో వ్యాక్సిన్ లపై ఒప్పందం కుదిరేదాకా పేటెంటు నిబంధనలను సడలించవచ్చునని అంటున్నాయి. మరికొన్ని ప్రభుత్వాలు అసలు ఏ సడలింపునైనా సరే కూడదని వ్యతిరేకిస్తున్నాయి. ఈ రెండు వైఖరులలో ఏదో ఒకటి నిర్ణయించడానికి జి-7 దేశాల సమావేశం ఎటువంటి ప్రయత్నమూ చేయలేదు. తాత్కాలిక సడలింపు ఉండాలంటున్న అమెరికా, ఫ్రాన్స్ దేశాలు కూడా ఈ విషయంలో మొండిగా ఉన్న తక్కిన జి-7 దేశాల మిత్రులను ఒప్పించే ప్రయత్నం ఏదీ చేయలేదు. పేటెంటు నిబంధనలను సడలించాల్సింది కేవలం వ్యాక్సిన్ ల ధరలను తగ్గించడం కోసం మాత్రమే కాదు. వ్యాక్సిన్ ల ఉత్పత్తిని పెంచడం కోసం కూడా. కాని ఆ దిశగా ఎటువంటి ప్రయత్నాలూ సాగడం లేదు. "ఒక ఒప్పందం కుదుర్చుకునే దిశగా ప్రయత్నాలు మొదలు పెట్టడానికి", "ఈ విషయాన్ని అత్యవసరంగా చర్చించడానికి" మాత్రమే జూన్ 9న జరిగిన డబ్ల్యుటివో సమావేశంలో అంగీకారం కుదిరింది.







# 172 మంది దివ్యాంగులకు ఏరువాక పౌర్ణమి సందర్భంగా శివశక్తి లీల అంజన్ ఫౌండేషన్ ద్వారా నిత్యవసర సరుకులు పంపిణీ

నరసరావుపేట, జూన్ 24 (ప్రజాపాలన):నరసరావుపేట మండలం పెద్దరెడ్డిపాలెం గ్రామంలో ఏరువాక పౌర్ణమి సందర్భంగా దివ్యాంగుల కార్పొరేషన్ మాజీ ఛైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరావు సూచన మేరకు, నరసరావుపేట పార్లమెంట్ పార్టీ అధ్యక్షులు జీవీ ఆంజనేయులు ఆధ్వర్యంలో, నరసరావుపేట నియోజకవర్గం టిడిపి ఇన్-ఛార్జ్ డా.చదలవాడ అరవింద బాబు సారథ్యంలో నరసరావుపేట నియోజకవర్గంలో లో 172 మంది దివ్యాంగులకు అందులో 150 మందికి శారీరక దివ్యాంగులకు నిత్యావసర సరుకులు (10 కిలోల బియ్యం,2 కిలోల గోధుమపిండి,1 కిలో కందిపప్పు, 1 కిలో సన్ఫ్లవర్ ఆయిల్, చింతపండు, మరియు 5 రోజులకు సరిపడా కూరగాయలు)అందించి వారికి ఈరోజు భోజన వసతి ఏర్పాట్లు చేసి 22 మంది అంద దివ్యాంగులకు వెయ్యి రూపాయల చొప్పున ఇచ్చిన శివశక్తి లీల అంజన్ పౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు జీ.వి ఆంజనేయులు మరియు ఫౌండేషన్ ఛైర్మన్ గోనుగుంట్ల లీలావతి సహకారంతో అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో దివ్యాంగులకు నిత్యవసర సరుకులు పంపిణీ చేసే విధంగా కృషి చేసిన నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్-ఛార్జ్ డా.చదలవాడ అరవింద బాబు మరియు దివ్యాంగుల కార్పొరేషన్ మాజీ ఛైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు లకి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో నరసరావుపేట పార్లమెంట్ తెలుగు రైతు అధ్యక్షులు వీరా రెడ్డి ,గ్రామ సర్పంచ్ యండమూరి రామా రావు,సంగం డైరీ మాజీ డైరెక్టర్ మక్కెన ఆంజనేయులు తదితరులు నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# జూదరుల అరెస్టు



పొన్నూరు, ప్రజాపాలన ప్రతినిధి: పట్టణ శివారులో జూదం ఆడుతున్న వ్యక్తులను పోలీసులు గురువారం అరెస్టు చేశారు. 16 వ వార్డు తుంగభద్ర కాలువ కట్ట పక్కనే పొలాల్లో పేకాట ఆడుతున్నట్లు సమాచారం మేరకు ఎస్ఐ షేక్ హాషీమ్ దాడులు నిర్వహించారు. ఏడుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. వీరి నుంచి రూ.22,300 స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# దిశ "యాప్ పై అవగాహన



పొన్నూరు, ప్రజాపాలన ప్రతినిధి:రాష్ట్ర ప్రభుత్వం మహిళా సంరక్షణ కోసం సాంకేతికతతో కూడిన పరిజ్ఞానాన్ని ప్రవేశపెట్టి వారి రక్షణకు బాసటగా నిలిచే" దిశ "యాప్ ను ప్రవేశపెట్టింది. స్థానిక 3వ, నాలుగవ వార్డ్ సచివాలయాల్లో "దిశ "యాప్ పై మహిళలకు అవగాహన కార్యక్రమం జరిగింది. ప్రతి మహిళ ఫోన్ లో "దిశ" యాప్ డౌన్లోడ్ చేసుకొని అత్యవసర పరిస్థితుల్లో %బూా% బటన్ నొక్కితే రక్షకభటులు నిమిషాల్లో తమను రక్షిస్తారని అన్నారు. దిశ యాప్ పై వివిధ అంశాలను మహిళలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వార్డు మహిళా పోలీసులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి



పొన్నూరు, ప్రజా పాలన ప్రతినిధి :రోడ్డు ప్రమాదంలో గురువారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ యువకుడు మృతి చెందాడు. రూరల్ ఎస్ఐ భాగ్యరాజ్ తెలిపిన వివరాల ప్రకారం, పొన్నూరు కు చెందిన ఎస్కే కరిముల్లా ద్విచక్రవాహనంపై విజయవాడ వెళుతుండగా, వెల్లలూరు కు చెందిన మట్టా కిషోర్ (24) ద్విచక్ర వాహనం పై పొన్నూరు నుంచి స్వగ్రామానికి ఎదురుగా వస్తున్న క్రమంలో, మామిళ్ళపల్లి సమీపంలో ఎదురెదురుగా ఢీకొన్నారు. ఈ ఘటనలో మట్టా కిషోర్ అక్కడికక్కడే మృతి చెందాడు. గాయాలపాలైన కరీముల్లాను ఆస్పత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

# ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఆన్ లైన్ శిక్షణ కార్యక్రమం




అమరావతి (ప్రజా పాలన) :ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల ప్రకారం విద్యార్థులకు హైఎండ్ స్కిల్స్ పై శిక్షణ ఇవ్వడమే లక్ష్యంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ (ఏపిఎస్ఎస్‌డిసి) పనిచేస్తోందని సంస్థ చైర్మన్ చల్లా మధుసూదన్ రెడ్డి తెలిపారు. సీఎస్ఆర్ బాక్స్, దాల్మియా భారత్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇడుపులపాయ ట్రిపుల్ ఐటి విద్యార్థులకు ఐబిఎం స్కిల్స్ బిల్డ్ శిక్షణ ఇచ్చే కార్యక్రమాన్ని ఆన్ లైన్ ద్వారా ఏపిఎస్ఎస్‌డిసి చైర్మన్ చల్లా మధుసూదన్ రెడ్డి, సంస్థ ఎండీ ఎన్. బంగార రాజు, ఉన్నత విద్యామండలి ఛైర్మన్, ట్రిపుల్ ఐటి వీసీ హేమచంద్రారెడ్డి ప్రారంభించారు. ఈ శిక్షణ కోసం ఇడుపులపాయ ట్రిపుల్ ఐటిలో మూడవ, నాలుగవ ఏడాది చదువుతున్న విద్యార్థులు 3152 మంది రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ (ఏపిఎస్ఎస్‌డిసి) చైర్మన్ చల్లా మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ... ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల ప్రకారం విద్యార్థులు చదువుకునే సమయంలోనే పరిశ్రమల్లో పనిచేయడానికి అవసరమైన నైపుణ్యాలపై శిక్షణ ఇచ్చేలా ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు. ఇందులో భాగంగానే దాల్మియా భారత్ ఫౌండేషన్, సీఎస్ఆర్ బాక్స్ వారి సీఎస్ఆర్ నిధులతో ఇడుపులపాయలోని ట్రిపుల్ ఐటిలో మూడు, నాలుగో ఏడాది చదివే విద్యార్థులకు ఐబిఎం స్కిల్స్ బిల్డ్ డిజిటల్ ప్లాట్ ఫామ్ పై శిక్షణ ఇవ్వడం జరుగుతోందన్నారు. ఈ శిక్షణ పొందిన విద్యార్థులు పరిశ్రమల్లో ఉద్యోగాలు చేసేందుకు సిద్ధంగా ఉంటారని.. చదువు పూర్తి కాగానే వారికి ఉద్యోగ అవకాశాలు వస్తాయని చల్లా మధుసూదన్ రెడ్డి అన్నారు.ఏపిఎస్ఎస్‌డిసి ఎండి ఎన్. బంగారరాజు మాట్లాడుతూ.. విద్యార్థులకు హైఎండ్ స్కిల్స్ పై శిక్షణ ఇవ్వాలని బుధవారం నూతన ఐటీ పాలసీ పై నిర్వహించిన సమీక్షలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి చెప్పారని.. ఆయన ఆదేశాలతో గురువారమే దాల్మియా భారత్ ఫౌండేషన్, సీఎస్ఆర్ బాక్స్ సహకారంతో విద్యార్థులకు ఐబీఎం స్కిల్స్ బిల్డ్ ద్వారా సెన్షియల్ స్కిల్స్, ప్రొఫెషనల్ స్కిల్స్, జాబ్ రెడీనెస్ స్కిల్స్ పై విద్యార్థులకు శిక్షణా కార్యక్రమాన్ని ప్రారంభించామన్నారు. కేవలం దాల్మియా భారత్ ఫౌండేషన్ తో మాత్రమే కాకుండా రాబోయే రోజుల్లో ఏపిఎస్ఎస్‌డిసి ద్వారా మరిన్ని శిక్షణా కార్యక్రమాలను అమలు చేసేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు.

ట్రిపుల్ ఐటి ఇడుపులపాయ విద్యార్థులు ఈ శిక్షణా కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని బంగార రాజు సూచించారు. అనంతరం ఉన్నత విద్యామండలి చైర్మన్, ట్రిపుల్ ఐటీ వీసీ ప్రొఫెసర్ హేమ చంద్రారెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడం ద్వారానే ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెరుగుతాయని ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చెబుతూ ఉంటారని.. అందుకు అనుగుణంగా ఇలాంటి శిక్షణా కార్యక్రమాలు ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. ఇలాంటి శిక్షణా కార్యక్రమాలు విద్యార్థుల భవిష్యత్తుకు ఎంతో ఉపయోగపడతాయన్నారు. దాల్మియా భారత్ ఫౌండేషన్, సీఎస్ఆర్ బాక్స్ వారు ఈ శిక్షణా కార్యక్రమాలను కేవలం ట్రిపుల్ ఐటి ఇడుపులపాయకి మాత్రమే పరిమితం చేయకుండా మిగతా ట్రిపుల్ ఐటీలకు కూడా విస్తరించాలని.. తద్వారా ట్రిపుల్ ఐటీలలో చదివే 24 వేల మంది విద్యార్థులకు లబ్ధి చేకూరుతుందన్నారు. దాల్మియా భారత్ ఫౌండేషన్ డీజీఎం బి.సంజయ్ కుమార్ మాట్లాడుతూ.. ఈ శిక్షణ పొందడం ద్వారా విద్యార్థులు వారు పనిచేసే దగ్గర లేదా కార్యాలయాల్లో ఎలాంటి నైపుణ్యాలు కలిగి ఉండాలో తెలుసుకునే అవకాశం ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో ఏపిఎస్ఎస్‌డిసి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ డి.వి రామకోటి రెడ్డి, ఏపిఎస్ఎస్‌డిసి టెక్నికల్ డాక్టర్ రవి గుజ్జుల, ఏరియా కోఆర్డినేటర్ గోపినాథ్, దాల్మియా భారత్ ఫౌండేషన్ డిజిఎం బి. సంజయ్ కుమార్, సీఎస్ఆర్ బాక్స్ ప్రాజెక్ట్ అసోసియేట్ శార్వరీ పారిక్, ఐబిఎం మేనేజర్ మనోవిరాజ్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# పట్టభద్రుల సంఘం ఆధ్వర్యంలో ఏరువాక కార్యక్రమం



వేటపాలెం, జూన్ 24 (ప్రజాపాలన): పట్టభద్రుల సంఘం ఆధ్వర్యంలో మండలలోని రైతులతో ఏరువాక కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. గురువారం అనంత భారత్ క్యాష్యు ప్రొడక్ట్స్ ఆవరణలో జరిగిన ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి ఐ కాశీ విశ్వనాథ్ ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా భూమి పూజా కార్యక్రమం నిర్వహించారు. కాశీ విశ్వనాథ్ మాట్లాడుతూ రైతులు ప్రతియేటా జేష్ఠమాస పౌర్ణమి రోజున వ్యవసాయ కార్యక్రమాలను నవధాన్యాల పూజతో నారుమళ్లు పోయడం ఆచారంగా వస్తుందన్నారు. ఆహార ధాన్యములు ప్రజలకు జీవనాధారము, చిరుధాన్యములు రైతులకు ప్రధాన పోషక ఆదాయ వనరులు కాబట్టి, ప్రతి ఒక రైతు నూతన వ్యవసాయ విధానాన్ని పాటిస్తూ, ఎరువులు తగ్గిస్తూ జీవామృతాన్ని వాడుతూ వ్యవసాయం చేయవలసిందిగా కోరారు. అనంతరం పట్టభద్రుల సంఘం అధ్యక్షులు ప్రత్తి వెంకట సుబ్బారావు మాట్లాడుతూ రైతు భారతదేశానికి వెన్నుముక వారికి ప్రభుత్వము చేయూత ఇవ్వాలన్నారు. పర్యావరణ పరిరక్షణకు సేంద్రియ ఎరువులు వినియోగించవలసిందిగా కోరారు. ఏరువాక కార్యక్రమంలో పాల్గొన్న రైతులందరికీ నూతన వస్త్రములతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘ సహాయ కార్యదర్శి సుంకర వెంకట లక్ష్మీప్రసాద్, రొండా పెరిరెడ్డి, వేటపాలెం మండల వ్యవసాయ సలహాదారు పులి సోమయ్య, పళ్లపోలు శంకర్రావు, సంఘ సభ్యులు ప్రతి చంద్రశేఖర్,మస్తాన్ రెడ్డి, మండల రైతు సలహా కేంద్రాలు సెక్రటరీలు, రైతులు కావూరి శ్రీనివాస్, కర్పూరపు ప్రసాద్ ,భోగి రెడ్డి శేఖర్ కాసుల రెడ్డి, రామానాయుడు తదితర రైతులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణకు సేంద్రియఎరువులు వినియోగించాలి - పట్టభద్రుల సంఘం అధ్యక్షులు ప్రత్తి వెంకట సుబ్బారావు



వేటపాలెం(ఒంగోలు) : పర్యావరణ పరిరక్షణకు సేంద్రియఎరువులు వినియోగించాలని, మండలవ్యవసాయాధికారి కాశీవిశ్వనాథ్, పట్టభద్రుల సంఘం అధ్యక్షులు ప్రత్తి వెంకట సుబ్బారావు అన్నారు.పట్టభద్రుల సంఘం ఆధ్వర్యంలో, వేటపాలెంలోని అనంత భారత్ క్యాష్యు ప్రొడక్ట్స్ వారి ఆవరణలో, వేటపాలెం మండల రైతులతో ఏరువాక కార్యక్రమంలో, మండలవ్యవసాయాధికారి కాశీవిశ్వనాథ్ పాల్గొని, భూమి పూజాకార్యక్రమాలు నిర్వహించారు.తదుపరి ప్రసంగిస్తూ, రైతులు ప్రతియేటా జేష్ఠమాసపౌర్ణమిరోజున, వ్యవసాయకార్యక్రమాలు, నవధాన్యాల పూజతో నారుమళ్లు పోవడం జరుగుతుంది. ప్రజలకు జీవనాధారమైన నవధాన్యాలలో ప్రధానంగా, వరి,నువ్వులు, పెసలు, మినుములు వంటి చిరుధాన్యములు, పంట వేయుటకు ప్రాధాన్యత ఉన్నది.ఈ చిరుధాన్యములు రైతులకు ప్రధాన పోషక ఆదాయ వనరులు కాబట్టి, ప్రతి ఒక రైతు నూతన వ్యవసాయవిధానాన్ని పాటిస్తూ, ఎరువులు తగ్గిస్తూ జీవామృతాన్ని వాడుతూ వ్యవసాయం చేయవలసిందిగా కోరారు.ఈ సందర్భంగా పట్టభద్రుల సంఘం అధ్యక్షులు ప్రత్తి వెంకట సుబ్బారావు మాట్లాడుతూ, రైతు భారతదేశానికి వెన్నుముక.వారిని సంపన్నులుగా తీర్చిదిద్దడానికి ప్రభుత్వము చేయూతను ఇవ్వాల్సిందిగా, ఈ ప్రాంత రైతుల రైతులకు సహకారం అందించవలసిందిగా, కార్యక్రమానికి విచ్చేసిన వ్యవసాయఅధికారిని కోరారు. అదేవిధంగా ప్రభుత్వ పథకాలను తెలియజేయవలసిందిగా కోరారు. పర్యావరణ పరిరక్షణకు సేంద్రియఎరువులు వినియోగించవలసిందిగా కోరారు.భూములలో లాభార్జన కలిగినటువంటి పంటలను, రైతులకు తెలియజేయవలసిందిగా కోరారు.ఈ ప్రాంతంలో వాక్కాయ, హైబ్రిడ్, నేరేడు, మామిడి, జామ వంటి ఉద్యానవనపంటలను ఎంచుకోవలసిందిగా రైతులను కోరారు. ఈ కార్యక్రమంలో సంఘ సహాయకార్యదర్శి సుంకర వెంకటలక్ష్మీప్రసాద్ మాట్లాడుతూ, ఏరువాక కార్యక్రమంలో పాల్గొన్నరైతులందరికీ శుభాకాంక్షలుతెలియజేసారు. ఈ కార్యక్రమంలో రొండా పెరిరెడ్డి, వేటపాలెం మండల వ్యవసాయ సలహాదారులు పులి.సోమయ్య, వళ్లపోలు.శంకర్రావు, సంఘసభ్యులు ప్రతి చంద్రశేఖర్, మస్తాన్ రెడ్డి, వేటపాలెం మండల రైతు సలహా కేంద్రాల సెక్రటరీలు, రైతులు కావూరి శ్రీనివాస్, కర్పూరపు ప్రసాద్, భోగి రెడ్డి శేఖర్ కాసుల రెడ్డి, రామానాయుడు తదితర రైతులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా పాల్గొన్నరైతులను, నూతనవస్త్రములతో సత్కరించి, శుభాకాంక్షలు తెలియజేసారు. పట్టభద్రుల సంఘం ఆధ్వర్యంలో, పూల శ్రీనివాసరావు, సుబ్రమణ్యం ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.పర్యావరణసమతుల్యం కాపాడాలని, పలువురు వారియొక్క ఉపన్యాసంలో రైతులను కోరారు.



# జగనన్న కాలనీలను నాణ్యతతో నిర్మించాలి: ఎమ్మెల్యే



వేటపాలెం, జూన్ 24 (ప్రజాపాలన): పేదలందరికీ ఇళ్ళు పథకంలో భాగంగా నిర్మిస్తున్న జగనన్న కాలనీలను నాణ్యతతో పాటు త్వరితగతిన పూర్తిచేయాలని చీరాల శాసనసభ్యులు కరణం బలరామకృష్ణమూర్తి అధికారులను ఆదేశించారు. నియోజకవర్గంలోని వేటపాలెం, చీరాల మండలాల్లో జగనన్న కాలనీల నిర్మాణ పనులను ఆయన గురువారం పరిశీలించారు. వేటపాలెం మండలంలోని బచ్చులవారిపాలెం శివారులోని కాలనీ, కొణిజేటి చేనేతపురిలోని రాజీవ్ స్వగృహ, జగనన్న కాలనీ, దేశాయిపేటలోని వివేకానందకాలనీ, అక్కాయిపాలెంలోని అబ్దుల్ కలాం కాలనీ, చీరాలలోని పాతచీరాల కాలనీలలో జరిగే నిర్మాణాలను ఎమ్మెల్యే పరిశీలించారు. కొణిజేటి చేనేతపురిలోని చేనేతలు కరోనా కారణంగా మగ్గం పని లేక ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నామని, ప్రభుత్వ పరంగా చేనేత కార్మికులను ఆదుకోవాలని కోరారన్నారు. ఈ కార్యక్రమంలో చీరాల మున్సిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు, వైస్ చైర్మన్ బొనిగల జైసన్ బాబు, ఇన్‌చార్జి కమీషనర్ పి. ఏసయ్య, హౌసింగ్ డీఈ మాధవరావు, ఏఈలు, వేటపాలెం, చీరాల తహసీల్దార్లు కె ఎల్ హేశ్వరరావు, హుస్సేన్, ఎంపీడీఓలు నేతాజీ, సాంబశివరావు, పలువురు అధికారులు, మున్సిపల్ సిబ్బంది, కౌన్సిలర్లు, వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

# జేష్ట పౌర్ణమి సందర్భంగా శ్రీ కనక నాగవరపమ్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు

వేటపాలెం, జూన్ 24 (ప్రజాపాలన): రావురిపేట శివార్లలో వేంచేసి ఉన్న శ్రీ కనక నాగవరపమ్మ అమ్మవారి పూజా కార్యక్రమం జేష్ట పౌర్ణమి సందర్భంగా అత్యంత వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా ట్రస్ట్ బోర్డు ఛైర్మన్ భానుమూర్తి మాట్లాడుతూ దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆదేశాల మేరకు ప్రతి సంవత్సరము జూన్ నెలలో పౌర్ణమి రోజున జరగే శిడి మహోత్సవ కార్యక్రమం కరోనా వలన నిలుపుదల చేయడం జరిగిందన్నారు. ఈరోజు ఉదయం 6 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు భక్తుల కొరిక మేరకు అమ్మవారిని ప్రత్యేక అలంకరణ చేసి భక్తుల దర్శనార్ధం ఏర్పాటు చేశామన్నారు. ప్రజలు అమ్మవారిని భక్తి శ్రద్దలతో పూజించుకున్నారన్నారు. వేటపాలెం రావి ఆనందబాబు జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు అమ్మవారికి ప్రసాదములు పంపిణీ ఏర్పాటు చేశారు. చీరాల మాజీ శాసన సభ్యులు ఆమంచి కృష్ణమోహన్, ,సినీనటులు అజయ్ ఘోష్, తహసిల్దార్ కె ఎల్ మహేశ్వరరావు, ఎంపిడివో కె నేతాజీ, బండ్ల బాబు తదితరులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది.



# పన్నుల భారం - బుకాయింపులు - నిజాలు

విజయవాడలో ఒక రిటైర్డ్ ఉద్యోగి
ఇల్లు - 291 చ.గ
ప్రస్తుత పన్ను - రూ.4312
ఇంటి విలువ రూ.1,30,70,847
0. 15 శాతం ప్రకారం కొత్త పన్ను - రూ. 19,618 (450%)
0. 5 శాతం ప్రకారం రూ. 65,000 (1500 %)

పట్టణాలలో ఇంటిపన్ను 15 శాతం మించి, రూ. 186 కోట్లకు మించి భారం పడదని మంత్రులు, ప్రభుత్వ పెద్దలు బుకాయిస్తున్నారు. పన్నులు పెంచటమే కాదు, పన్ను విధించే విధానాన్ని మౌలికంగా ప్రభుత్వం మార్చేసింది. ఇప్పటివరకు అద్దె విలువ ఆధారంగా ఇంటి పన్ను నిర్ణయించే విధానం ఉంది. ఇప్పుడు ఆస్తి విలువ (రిజిస్ట్రేషన్ శాఖ నిర్ణయించిన స్థలం విలువ, ఇంటి నిర్మాణం విలువ)పై...నివాసాలపై 0.1 నుండి 0.5 శాతం వరకు, నివాసము కానీ వ్యాపార, ఇతర సంస్థలపై 0.2 నుండి రెండు శాతం వరకు పన్ను విధించడానికి చట్ట సవరణ చేశారు. 198 నెంబర్ జీవో విడుదల చేశారు. ఈ విధానం వలన అనేక రెట్లు పన్ను భారం పెరుగుతుంది. చాలాకాలం నుండి ప్రపంచ బ్యాంకు ఆదేశాల మేరకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఈ విధానం అమలు కోసం ప్రయత్నిస్తున్నాయి. ఇప్పుడు కేంద్రం ఈ విధానాన్ని రాష్ట్రాలు, ప్రజలపైన రుద్దింది. రాష్ట్ర ప్రభుత్వం అప్పుల కోసం, ఖజానా నింపుకోవడానికి కేంద్రానికి లొంగిపోయి చట్ట సవరణ చేసింది. అమలు ప్రారంభించింది.

కరోనా కాలంలో పన్నులు తగ్గించాలని జనం కోరుతున్నారు. తగ్గించకపోగా ప్రభుత్వం పెంచింది. పైగా ఇది పెద్ద భారం కాదని ప్రభుత్వ పెద్దలు వాదించటం దారుణం. ఒక్క సంవత్సరమే కాదు, ప్రతి సంవత్సరం 15 శాతం చొప్పున పెంచుకుంటూ పోతారు. అంటే ఐదేళ్లలోనే 100 శాతం పెరుగుతుంది. క్రమంగా పన్ను ఆస్తి విలువ స్థాయికి చేరుకోగానే 15 శాతం పరిమితి లేకుండా మున్సిపాలిటీ నిర్ణయించిన పన్ను శాతాన్ని బట్టి పూర్తి స్థాయి పన్ను వసూలు చేయాలని జీవో లో పొందుపర్చారు. అంతే కాకుండా భూముల విలువలను ప్రభుత్వం ప్రతి సంవత్సరం పెంచుతుంది. ఆ విలువ ఆధారంగా ప్రతి సంవత్సరం ఇంటిపన్ను పెరుగుతూనే ఉంటుంది. ఇప్పుడు స్టార్ హోటల్ మొదలుకొని చిన్న షాపు వరకు అందరికీ ఒకేరకమైన పన్ను రేటు నిర్ణయించారు.

ఇళ్లకు 2002 నుండి, వ్యాపార సంస్థలకు 2011 నుండి ఇప్పటివరకు ఇంటి పన్ను పెంచలేదని మరో వాదన చేస్తున్నారు. ఇది పూర్తిగా వాస్తవం కాదు. ముక్కముక్కలుగా, పలు రూపాలలో భారాలు మోపారు. గదులు పెరిగాయని, కప్పు మారిందని, వ్యాపారం చేస్తున్నారని రకరకాల సాకులు చెప్పి పన్నులను విడివిడిగా దశలవారీగా పెంచారు. మంచినీరు, డ్రైనేజీ చార్జీలు కొద్ది సంవత్సరాల క్రితమే విజయవాడలో ఒకేసారి 200 నుండి 300 శాతం పెంచారు. ఆ తర్వాత ప్రతి సంవత్సరం 7 శాతం చొప్పున పెంచుకుంటూ వెళుతున్నారు. ఇల్లు కట్టేటప్పుడు భవన నిర్మాణ ఫీజులు, సదుపాయాల కోసం డెవలప్‌మెంట్ ఛార్జీలు, ఆఖరికి మొక్కలు వేస్తే దాని చుట్టూ వేసే ట్రీ గార్డులకు ప్రజల నుండి ఫీజులు వసూలు చేస్తున్నారు. ఇంటి పన్నులపై అడ్మినిస్ట్రేటివ్ చార్జీలు కొన్ని చోట్ల అదనంగా వేసి, ఆ తర్వాత ఇంటి పన్నుల్లో కలిపేశారు. ఈ రకంగా పరోక్షంగా పెంచుకుంటూ వెళ్లారు.

ఇంటి విలువ పెరిగితే పన్ను పెంపు తప్పదు కదా అని మరో వితండవాదం చేస్తున్నారు. ఇల్లు కొనుక్కున్నప్పుడు పెరిగిన విలువను బట్టి స్టాంప్ డ్యూటీ చెల్లిస్తారు. ఇన్‌కమ్ టాక్స్, క్యాపిటల్ గెయిన్స్, ఇతర పన్నులు ప్రభుత్వానికి చెల్లిస్తారు. సొంత ఇంటిలో నివాసం ఉన్నా, కొంత భాగాన్ని అద్దెకు ఇచ్చినా అద్దె విలువ పెరుగుతుంది తప్ప, ఆస్తి విలువ బట్టి ప్రతి సంవత్సరం అదనపు ఆదాయం రాదు. ఈ విషయంలో ప్రభుత్వం పక్కదారి పట్టిస్తోంది. అవినీతిని అరికట్టడానికి, పారదర్శకత, జవాబుదారీతనం కోసం ఆస్తి విలువ ఆధారిత పన్ను విధానం పెట్టామని మరో అబద్ధం చెబుతోంది. వాస్తవానికి అధికారులే కాదు...ప్రజా ప్రతినిధులు కూడా...ఇల్లు కట్టడం మొదలు వివిధ సందర్భాలలో రేట్లు కట్టి మరీ ప్రజల నుంచి డబ్బు గుంజుతున్నారు. పైనుండి కింది వరకు ఈ అవినీతికి కారణమైన పాలకులే అవినీతిని అరికట్టే పేరుతో మళ్లీ ప్రజలపై పన్నులు మోపడం హాస్యాస్పదం. అద్దె విలువలను ప్రతి ఇంటికి అధికారులు విడివిడిగా నిర్ణయించటం లేదు. ప్రాంతాలను బట్టి అద్దె విలువలను మున్సిపాలిటీలే నిర్ణయించే విధానం అమలులో ఉంది. లోపాలుంటే సరి చేయవచ్చు. కానీ ఆదాయం పెంచుకోవటం కోసం అడ్డదారి తొక్కటం అర్థరహితం.

నిజంగా 15 శాతం పన్ను పెంపే ప్రభుత్వ లక్ష్యం అయితే, దీనికోసం చట్ట సవరణ అవసరం లేదు. ఆస్తి విలువ ఆధారిత పన్ను విధానం ప్రవేశపెట్టాల్సిన అగత్యం లేదు. ప్రభుత్వ ఉద్దేశం ఒకటి, చెబుతున్నది మరొకటి.

ఇంటి పన్నుతో పాటు ఈ నెల నుండి రాష్ట్రవ్యాప్తంగా క్లీన్ ఏపీ పేరుతో చెత్త పన్నులు ప్రవేశపెట్టారు. సగటున ప్రతి కుటుంబం నుండి సంవత్సరానికి రూ. 720 నుండి రూ. 1440 వరకు, వ్యాపార సంస్థలకు రూ. 2400 నుండి రూ. 1,80,000 వరకు వసూలు చేసే రేట్లు నిర్ణయించారు. రాష్ట్రంలో ఉన్న 50 లక్షల కుటుంబాలకు సగటున వెయ్యి రూపాయల చొప్పున 500 కోట్లు, ఐదు లక్షల చిన్న, మధ్య తరహా వ్యాపార సంస్థలపై సగటున రూ.5 వేలు చొప్పున రూ. 250 కోట్లు మొత్తం కలిపి రూ.750 కోట్ల రూపాయల భారం సంవత్సరానికి పడుతుంది.

కరోనా సమయంలో పారిశుధ్యం, ప్రజారోగ్యంతో వ్యాపారం చేయడం తగునా? ఇకనుండి పారిశుధ్యం, మంచినీరు, డ్రైనేజీ నిర్వహణకు అయ్యే ఖర్చు మొత్తాన్ని ప్రజల నుండి రాబట్టాలని, ప్రతి సంవత్సరం ఈ చార్జీలు తదనుగుణంగా పెంచాలని చట్టంలో పొందుపరిచారు. ఇదే ప్రమాదకర విధానం. 375 చదరపు అడుగులు లోపు ఇళ్లకు ఆస్తి పన్ను 50 రూపాయలు చెల్లిస్తే చాలని ప్రకటించారు. ఈ అంశం చట్టంలో ఉన్నా నోటిఫికేషన్ లో ఎక్కడా లేదు. ప్రస్తుత ప్రభుత్వం పేదలకు కేటాయించే సెంటు స్థలంలో ఇల్లు కట్టుకున్నా రూ. 50 నిబంధన వర్తించదు. అందరిలాగానే పన్ను పడుతుంది. 40 గజాల లోపు ఉండే ఇళ్ళు అతి తక్కువ. అందులోనూ పైఅంతస్తులో రేకుల షెడ్డు వేసుకున్నా విస్తీర్ణం ఎక్కువైందని ఆ పన్ను తగ్గింపు వర్తించదు. ప్రస్తుతం ఉన్న చట్టంలో ప్రభుత్వం నిర్మించిన ఇళ్లకు రెండు రూపాయల పన్ను మాత్రమే వసూలు చేయాలని ఉన్నా, అది ఎక్కడా అమలు జరగటం లేదు. ఇంటి పన్ను కంటే మంచి నీరు, డ్రైనేజీ ఛార్జీలు అధికమయ్యాయి. ఈ చార్జీల నుండి పేదలకు మినహాయింపు లేదు. ఆ విషయం ప్రభుత్వం చెప్పకుండా తప్పుదారి పట్టిస్తోంది. మరోవైపు పట్టా లేకపోతే అదనంగా మరో 100 శాతం పన్ను విధించడానికి నిబంధనలు రూపొందించారు. ప్రభుత్వం పట్టా ఇవ్వదు. పట్టా లేదని అదనపు వడ్డింపులు మాత్రం చేస్తుంది. అద్దెదారుల పైన పన్నుల పెంపు ప్రభావం పరోక్షంగా ఉంటుంది. వ్యాపార సంస్థలు వినియోగదారుల నుండి వసూలు చేస్తాయి. ఈ భారం మొత్తం ప్రజలు కట్టాల్సిందే.

ఆస్తి విలువ ఆధారిత పన్ను అన్ని రాష్ట్రాల్లో అమలు చేస్తున్నారని ప్రభుత్వం నమ్మబలుకుతోంది. ఇప్పటివరకు కర్ణాటక లోని మున్సిపాలిటీలు, మహారాష్ట్ర లోనే అమలు జరుగుతోంది. కేంద్ర ప్రభుత్వం పెట్టిన షరతులను ఆంధ్రప్రదేశ్, మధ్యప్రదేశ్ మాత్రమే ముందుగా అంగీకరించాయి. దేశం లోని ఇతర రాష్ట్రాల్లో ఇప్పటికీ ఆస్తి విలువ ఆధారిత పన్ను విధానం లేదు. గతం నుండి ప్రపంచ బ్యాంకు ఇవే విధానాలను సూచిస్తోంది. గత పాలకుల హయాంలో జవహర్‌లాల్ నెహ్రూ స్కీమ్, నేటి బిజెపి ప్రభుత్వ స్మార్ట్ సిటీలు, అమృత్ పథకాలు, ఫైనాన్స్ కమిషన్ నిధులకు ప్రమాదకర షరతులకు ముడిపెట్టారు. గతంలో కేంద్రంలో, రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్, టిడిపి ఇదే విధానాలను అమలు చేయడానికి ప్రయత్నించాయి. అయితే బిజెపి మరింత దూకుడుగా అమలు చేస్తోంది. దీనినీ రాష్ట్ర ప్రభుత్వం వ్యతిరేకించాల్సింది పోయి సమర్థించడం శోచనీయం.

ప్రతిసారి పన్నులు పెంచేటప్పుడు పాలకులు ఇదేరకమైన వాదనలు చేశారు. ఒకే దేశం-ఒకే పన్ను పేరుతో జిఎస్‌టి తెచ్చినప్పుడు, ఇక పన్నుల వేధింపుల నుండి విముక్తి అని నమ్మబలికారు. ఆచరణ ఏమైందో మనం చూస్తున్నాం. అంతేకాదు ప్రజలను మభ్యపరిచి సంస్కరణలను అమలు చేసే తప్పుడు పద్ధతులను పాలకులు అమలు చేస్తున్నారు. పెట్రోల్, డీజిల్ రేట్లు ఇక ప్రభుత్వం నిర్ణయించదని, అంతర్జాతీయ మార్కెట్లో తగ్గితే తగ్గుతుందని తియ్యగా చెప్పారు. ఏం జరిగింది? ముక్కముక్కలుగా ప్రతి రోజూ పెంచుతూ ప్రజల కళ్ళు కప్పుతున్నారు. వంటగ్యాస్ సబ్సిడీ పేరుతో మోసం చేసి దశల వారీగా సబ్సిడీ ఎత్తివేశారు. విద్యుత్ చార్జీలు పెంచలేదని చెబుతూ విద్యుత్ బిల్లులు మాత్రం పెంచేస్తున్నారు. పెనాల్టీలు, పాత బకాయిలు అనే పేరుతో రకరకాలుగా పిండుతున్నారు. ఈ విధానాల అమలుకు ప్రధాన ముద్దాయి కేంద్రం లోని బిజెపి ప్రభుత్వం. కానీ అదే బిజెపి నేతలు రాష్ట్రంలో ఆస్తిపన్ను తగ్గాలని ఆందోళన చేయటం విడ్డూరం. వారికి చిత్తశుద్ధి ఉంటే షరతులు రద్దు చేయాలని ఢిల్లీలో ఆందోళన చేయాలి. మోడీని కోరాలి. ఈ విధానాల పాపం వారిదే. దానికి వత్తాసు పలికిన వైసిపి దే.

పన్నులు పెరక్కుండా మున్సిపాలిటీలు ఎలా నడుస్తాయని ప్రజల ముందు మరో వాదన చేస్తున్నారు. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి మౌలిక సదుపాయాల కల్పన బాధ్యత ప్రభుత్వాలది, స్థానిక సంస్థలదే. కేంద్రం వసూలు చేసే పన్నుల్లో నుండి రాష్ట్రాలకు వాటా ఇవ్వటం, రాష్ట్ర ఆదాయంలో నుండి స్థానిక సంస్థలకు వాటా ఇవ్వటం 73, 74 రాజ్యాంగ సవరణల స్ఫూర్తి. ప్రతి పట్టణంలో జిఎస్‌టి, వ్యాట్ ఇలా అనేక రకాల పన్నులు వసూలవుతాయి. ఈ పన్నులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తమ ఖజానాలో వేసుకుంటూ, అభివృద్ధి పేరుతో మళ్లీ మున్సిపాలిటీలలో ప్రజలను పన్నుల పేరుతో పీడించడం దుర్మార్గం. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్పొరేట్ కంపెనీలకు అడ్డగోలుగా రాయితీలు ఇస్తున్నాయి. వారికి బ్యాంకులు రుణమాఫీ చేస్తున్నాయి. అదే పాలకులు...ప్రజలు పన్నులు కట్టకపోతే ఎలా అని వాదించడం విడ్డూరం.

సంఘాలతో మాట్లాడిన తర్వాత, వారు కోరిన దానికంటే తక్కువ పెంచామని మంత్రి పచ్చి అబద్ధాలు చెబుతున్నారు. సంఘాలతో చర్చించలేదు. పైపెచ్చు మూడు నెలల క్రితం జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో గెలిచిన కౌన్సిళ్ళలో వారి పార్టీవారే అత్యధికంగా ఉన్నా ఎన్నికైన కౌన్సిళ్ళతో కూడా చర్చించలేదు. ప్రజల్లో వ్యతిరేకత లేదని చెత్త పన్నును ప్రజలు స్వాగతిస్తున్నారని మంత్రి వల్లెవేస్తున్నారు. ఇదొక అవాస్తవం. చట్టం చేసినప్పుడు ప్రజలకు వాస్తవాలు పూర్తిగా తెలియదు. మున్సిపాలిటీ కమిషనర్ నోటిఫికేషన్లు ఇచ్చిన తర్వాత చర్చ ప్రారంభమైంది. పార్టీలు స్పందించక తప్పని పరిస్థితి ఏర్పడింది. ముందు నుండి పౌర సమాఖ్య, ఇతర సంఘాలు చట్ట సవరణలు చేసినప్పటి నుండి రాష్ట్ర వ్యాప్తంగా యాత్రలు, ఆందోళనలు సాగిస్తున్నాయి. వాటికి ప్రజలు మద్దతు ఇచ్చారు. క్రమంగా ఉద్యమం ఉధృతం అవుతోంది. జూన్ 30, జులై ఒకటవ తేదీల్లో మున్సిపల్ కార్యాలయాల వద్ద ధర్నాలకు సమాఖ్య పిలుపునిచ్చింది. ఈలోపు సంతకాల సేకరణ, ప్రజా బ్యాలెట్ నడుస్తుంది. ప్రజలు వాస్తవాలను గమనించి ఇందులో భాగస్వాములు కావాలి.







## అత్యంత భక్తిశ్రద్ధలతో కనక నాగవరపమ్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు

**- కరోనా నేపథ్యంలో వాయిదా పడిన తిరునాళ్ళు - కోవిడ్ నిబంధనలు పాటిస్తూ, ప్రత్యేక పూజలకు,భక్తులకు అనుమతి**

ఒంగోలు : ప్రకాశంజిల్లా వేటపాలెంమండలం రామన్నపేటలో, వేంచేసిఉన్న శ్రీ కనకనాగవరపమ్మ అమ్మవారితిరునాళ్ళు,కరోనా నేపథ్యంలో వాయిదావేయడం జరిగింది. దేవాదాయ శాఖ మేనేజర్ టీవీ.శివనాగదాసు పర్యవేక్షణలో, ఆలయకమిటీ వారి సహకారంతో,కోవిడ్ నిబంధనలు పాటిస్తూ, అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులకు అనుమతినిచ్చారు. ఈ సందర్భంగా అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. నియమితసంఖ్యలో కోవిడ్‌నిబంధనలు పాటిస్తూ, భక్తులు అమ్మవారిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేటపాలెం మండలం తహసీల్దార్ కేఎల్ మహేశ్వరరావు, ఎంపీడీవో నేతాజీ, బిఎస్ఎన్ఎల్ రిటైర్డ్ డి.ఇ.కంకట మోహనరావు, క్రిస్టల్ హోండా షోరూం అధినేత కంకట శివప్రసాద్, సినీయాక్టర్ అజయ్ ఘోష్, తదితర ప్రముఖులు అమ్మవారి దర్శనానికి విచ్చేశారు. ఆయా ప్రముఖులకు ఆలయకమిటీ ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా సన్మానం చేశారు. ఆయా రంగాల ప్రముఖులు, ఆయాశాఖలఅధికారులు పాల్గొన్నారు.

## పారిశుధ్య కార్మికులకు నిత్యావసర వస్తువులపంపిణీ



చీరాల(ఒంగోలు) : కరోనా కష్టకాలంలో, ఎండనక వాననక, రాత్రనక పగలనక, ప్రాణాలను సైతం లెక్క చేయకుండా, పంచాయతీ పరిధిలో పారిశుధ్యమును మెరుగుపరుస్తూ, పరిశుభ్రత గా ఉండేలా చూస్తున్న, పారిశుధ్య కార్మికుల సేవలు ప్రశంసనీయమని ఎంపీడీవో సిహెచ్.సాంబశివరావు అన్నారు. చీరాల మండలం పరిధిలోని దేవాంగపురి పంచాయతీ కార్యాలయఆవరణలో, పంచాయితీ పారిశుధ్య కార్మికులకు, ఎన్.ఎం.ఆర్.సిబ్బందికి, బీరక నాగయ్య విగ్రహ కమిటీ ఆధ్వర్యంలో, నిత్యావసరాలను ఎంపిడిఓ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ సాంబశివరావు మాట్లాడుతూ, పట్టణాల్లోనూ, గ్రామాల్లోనూ, దైనందిన జీవితంలో పారిశుధ్య కార్మికులు, కీలక పాత్ర పోషిస్తున్నారని, నిత్యం ఎంతో కష్టపడి గ్రామాలలో పరిశుభ్రతకు, పారిశుధ్య కార్మికులు చేస్తున్న కృషి, ఎంతో అభినందనీయం అన్నారు. బీరక నాగయ్య విగ్రహ కమిటీ వారి స్ఫూర్తితో, మరి కొందరుదాతలు, పారిశుధ్యకార్మికులకు సహాయంచేసేందుకు, ముందుకు రావాలని పిలుపునిచ్చారు. బీరక నాగయ్య విగ్రహ కమిటీ ఆధ్వర్యంలో, పారిశుధ్య కార్మికులు, ఎన్ఎంఆర్‌సిబ్బంది మొత్తం 36మందికి, ఏడువేలరూపాయల విలువైన నిత్యవసరవస్తువులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి అంజయ్య, సీనియర్ సహాయకులు కోటేశ్వరరావు, విగ్రహ కమిటీ అధ్యక్ష కార్యదర్శులు బట్టా మోహనరావు పింజల.శ్రీనివాస రావు, కోశాధికారి బట్టాశివప్రసాద్,సీతారామయ్య, విగ్రహ కమిటీ సభ్యులు,పారిశుధ్య కార్మికులు,ఎన్.ఎం.ఆర్ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు

## చీరాల ప్రాంతంలో నాటుసారా లేకుండా చేస్తా - సెబ్ ఇన్స్పెక్టర్ సోమయ్య

చీరాల(ఒంగోలు) : ప్రకాశం జిల్లా స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ అసిస్టెంట్ కమిషనర్ సెబ్ ఒంగోలు సూపరిండెంటెంట్ లఆదేశాల మేరకు,చీరాల సెబ్ఇన్స్పెక్టర్ సోమయ్య ఆధ్వర్యంలో ఆకస్మికంగా దాడులు జరిగాయి. నాటుసారా తయారీని నిర్మూలించేందుకు నడుంబిగించిన,సెబ్ అధికారులు మండలంలో విస్తృతంగా దాడులు నిర్వహించారు. రాంనగర్‌లో నాటుసారా తయారీకి ఉపయోగించే బెల్లంఊటను గుర్తించారు. సుమారు 1000 లీటర్ల బెల్లంవూటను ధ్వంసం చేశారు. త్వరలోనే నాటుసారాఅన్నది చీరాలప్రాంతంలో లేకుండా చేస్తానని సోమయ్య ఈ సందర్భంగా చెప్పారు.



# విదేశాల్లోనూ విద్వేష రాజకీయాలేనా ?

హిందూ అమెరికన్ ఫౌండేషన్ (హెచ్.ఎ.ఎఫ్), సేవా ఇంటర్నేషనల్ తదితర సంఘపరివార సంస్థలు పౌరసత్వ చట్ట సవరణకు అనుకూలంగా, కాశ్మీర్ కు రాష్ట్ర హోదా రద్దును సమర్థిస్తూ, హిందూత్వ వాదనలను అమెరికాలో బలంగా ప్రచారం చేస్తున్నాయి. ముస్లింల పట్ల విద్వేషాన్ని రెచ్చగొడుతున్నాయి. వీటి బండారాన్ని హిందూస్ ఫర్ హ్యూమన్ రైట్స్ ఎప్పుడైతే బైట పెట్టిందో...ప్రభుత్వం ఇచ్చిన రుణాన్ని సహాయ కార్యక్రమాల కోసం కాకుండా హిందూత్వ ప్రచారానికి వాడుతూ దుర్వినియోగం చేస్తున్న వైనంపై విచారణకు ఎప్పుడైతే డిమాండ్ చేసిందో...అప్పటి నుంచీ సంఘపరివారం ఈ మానవ హక్కుల వేదిక కార్యకర్తలపై కత్తి గట్టింది. దేశంలో కోవిడ్-19 విలయతాండవం చేస్తూంటే ప్రజలను ఆదుకునే చర్యలు చేపట్టకపోగా, మోడీ ప్రభుత్వం తమ హిందూత్వ ఎండాను అమలు జరపడానికి, కార్పొరేట్ - అనుకూల చట్టాలతో ప్రజల మీద మరిన్ని భారాలను మోపడానికి తయారైంది. గత ఏడాది కాలంగా ఈ ప్రహసనాన్ని దేశ ప్రజలు గమనిస్తూనే వున్నారు. రామ్‌దేవ్ బాబా కరోనిల్ వ్యాపారం, కుంభమేళా వ్యవహారం, స్వయానా బిజెపి మంత్రులు, నాయకులు సాగిస్తున్న మూఢవిశ్వాసాల ప్రచారం దేశంలో జోరుగా, నిస్సిగ్గుగా సాగిపోతోంది. ఇదేమని ప్రశ్నించిన వారిపై ఉపా చట్టాన్ని ప్రయోగించడం, కొత్త ఐ.టి నిబంధనల పేరుతో సోషల్ మీడియాలో వెల్లువెత్తుతున్న విమర్శలను కట్టడి చేయబూనుకోవడం సంఘపరివారం అసలు రంగును బట్టబయలు చేస్తున్నాయి. ఈ తరహా కార్యక్రమాలు ఇక్కడే కాకుండా విదేశాల్లోనూ సాగిస్తోంది సంఘ పరివారం. విశ్వహిందూ పరిషత్ ఆఫ్ అమెరికా, ఎకాల్ విద్యాలయ ఫౌండేషన్, ఇన్ఫినిటీ ఫౌండేషన్, సేవా ఇంటర్నేషనల్, హిందూ అమెరికన్ ఫౌండేషన్ అనే అయిదు సంస్థ లూ ఆరెస్సెస్ కి అనుబంధంగా పని చేస్తాయన్నది బహిరంగ రహస్య మే. ఇటీవల అమెరికన్ ప్రభుత్వం తీసుకున్న కోవిడ్ ఉద్దీపన చర్యల్లో భాగంగా అమెరికన్ చిన్న పరిశ్రమల నిర్వహణ సంస్థ (యు.ఎస్ స్మాల్ బిజినెస్ అడ్మినిస్ట్రేషన్ - ఎస్‌బిఎ) వివిధ సంస్థల కు ఉదారంగా రుణాలిచ్చింది. ఆ రుణాలను ఉపయోగించి ఈ సంస్థలు వివిధ సేవా కార్యక్రమాలను చేపట్టవలసి వుంది. పైన చెప్పిన అయిదు సంస్థలూ 8,33,000 డాలర్ల రుణాన్ని ఎస్‌బిఎ దగ్గర తీసుకున్నాయి. మన కరెన్సీలో ఇది సుమారు రూ.625 కోట్లు. ఈ సంస్థల వ్యవహారాన్ని హిందూస్ ఫర్ హ్యూమన్ రైట్స్ అనే మానవ హక్కుల వేదిక ప్రతినిధులు సునీతా విశ్వనాథ్, రాజు రాజగోపాల్, ఇండియన్ అమెరికన్ ముస్లిం కౌన్సిల్ అనే సంస్థ ప్రతినిధులు రకీబ్ నాయక్, రషీద్ అహ్మద్ తదితరులు వెలుగులోకి తెచ్చారు. మోడీ ప్రభుత్వం తెచ్చిన పౌరసత్వ చట్టం వివక్షతో కూడుకున్నదని ఐరాస విమర్శించిన సంగతి తెలిసినదే. హిందూ అమెరికన్ ఫౌండేషన్ (హెచ్.ఎ.ఎఫ్), సేవా ఇంటర్నేషనల్ తదితర సంఘపరివార సంస్థలు పౌరసత్వ చట్ట సవరణకు అనుకూలంగా, కాశ్మీర్ కు రాష్ట్ర హోదా రద్దు ను సమర్థిస్తూ, హిందూత్వ వాదనలను అమెరికాలో బలంగా ప్రచారం చేస్తున్నాయి. ముస్లింల పట్ల విద్వేషాన్ని రెచ్చగొడుతున్నాయి. అమెరికా లో ఉన్న ప్రవాస భారతీయులందరికీ తమే ప్రతినిధులమన్నట్టు వ్యవహరిస్తున్నాయి. వీటి బండారాన్ని హిందూస్ ఫర్ హ్యూమన్ రైట్స్ ఎప్పుడైతే బైట పెట్టిందో...ప్రభుత్వం ఇచ్చిన రుణాన్ని సహాయ కార్యక్రమాల కోసం కాకుండా హిందూత్వ ప్రచారానికి వాడుతూ దుర్వినియోగం చేస్తున్న వైనంపై విచారణకు ఎప్పుడైతే డిమాండ్ చేసిందో...అప్పటి నుంచీ సంఘపరివారం ఈ మానవ హక్కుల వేదిక కార్యకర్తలపై కత్తి గట్టింది. హిందూ అమెరికన్ ఫౌండేషన్ ను అప్రతిష్టపాలు చేయజూస్తున్నారంటూ హక్కుల వేదిక ప్రతినిధులపై దావా వేసింది. 750 లక్షల డాలర్ల నష్ట పరిహారాన్ని డిమాండ్ చేసింది. అయితే ఈ దావాను తాము కోర్టులో దీటుగా ఎదుర్కొంటామని హక్కుల వేదిక ప్రతినిధులు అంటున్నారు. ప్రభుత్వం ఇచ్చిన రుణం పక్కదారి పడుతోందని తాము ఫిర్యాదు చేస్తే హెచ్.ఎ.ఎఫ్ భుజాలు తడుముకుని కోర్టులో దావా వేయడం బట్టి తమ ఆరోపణ సరైనదని రుజువైందని హక్కుల వేదిక ప్రతినిధి ప్రభుదాస్, రకీబ్ నాయక్ అంటున్నారు. టాక్స్ పేయర్ల సొమ్మును దుర్వినియోగం చేస్తూ ఇంకోవైపు మత విద్వేషాలను రెచ్చగొట్టే ప్రచారం చేసి అమెరికాలో సామరస్య వాతావరణాన్ని కలుషితం చేయడం సహించరానిదని వారంటున్నారు.

## వృద్ధాప్యంలో కండలు ఇక కరగవు



వయసు పైబడినకొద్దీ కండలు కరిగిపోతుంటాయి. వృద్ధాప్యంలో కాళ్లు, చేతుల్లోని కండరాలు కరిగిపోయి బక్కచిక్కినట్లు కనిపిస్తుంటారు. అయితే అలా ఎందుకు అవుతుందో మాత్రం ఇప్పటివరకు ఎవరూ చెప్పలేకపోయారు. దీనిపై పరిశోధన జరిపిన యూకేలోని మాంచెస్టర్ మెట్రోపాలిటన్ యూనివర్సిటీ శాస్త్రవేత్తలు.. వయసుపైబడే కొద్దీ కాళ్లలోని కండరాలను నియంత్రించే 30 నుంచి 50శాతం నాడులు బలహీనపడిపోతాయని గుర్తించారు. దీంతో మెదడు, కండరాల మధ్య సంబంధం తెగిపోవడం వల్ల కండలు కరిగిపోతాయని శాస్త్రవేత్తలు తెలిపారు. అయితే ఈ నాడులు బలహీనపడటాన్ని తగ్గిస్తే కండరాలు కరగకుండా జాగ్రత్త పడొచ్చని పేర్కొన్నారు.

## వృద్ధ విలాపం!



'వృద్ధులను గౌరవించాలి'... బస్సుల్లోనో, బడి గోడలపైనో కనిపించే నీతి వాఖ్యమిది. దీనిని ఎవరూ ఆచరణలో చూపడం లేదు. దేశంలో ప్రతి ఇద్దరు వృద్ధుల్లో ఒకరు ఒంటరితనంలో బాధపడుతున్నారు. కనీసం ప్రేమగా మాట కలిపేవారు కూడా లేక కుంగుబాటుకు గురవుతున్నారు. తల్లిదండ్రులను వదిలేసి పిల్లలు తమ దారి తాము చూసుకోవడమే ఇందుకు ప్రధాన కారణం. ఈ పరిస్థితి పట్టణాల్లో మరీ ఎక్కువ గా ఉంది. 10 కోట్ల మందికి పైగా ఉన్న వృద్ధులున్న మన దేశంలో అనేక మంది మానసిక సమస్యలతో బాధపడడానికి ఒంటరితనమూ కారణమవుతోంది. 'భారత్‌లో మారుతున్న వృద్ధుల అవసరాలు, హక్కులు' అనే పేరుతో ఏజ్‌వెల్ అనే సంస్థ సర్వే నిర్వహించి ఈ వివరాలను వెల్లడించింది. 25 రాష్ట్రాల్లో 15 వేల మంది వృద్ధులతో ఈ సంస్థ మాట్లాడింది. ఇందులో 47.49 శాతం ఒంటరితనంతో గుబులుగా బతుకీడుస్తున్నారు. పట్టణాల్లో 5 వేల మంది సర్వేలో పాల్గొనగా వారిలో 3,205 మంది(64.1 శాతం) ఒంటరి జీవులే. ఇక పల్లెల్లో 10 వేల మంది సర్వేలో పాల్గొనగా వారిలో 39.19 శాతం కనీసం మాట పలకరింపునకూ నోచుకోవడం లేదు.

కారణాలివి..

సర్వేలో పాల్గొన్న వారిలో ఎక్కువ మంది తమ జీవిత భాగస్వామిని కోల్పోయిన వృద్ధులు, లేదా పిల్లలతో సంబంధం లేకుండా కేవలం భార్యతో కలిసి విడిగా జీవిస్తున్న వారున్నారు. ఇది వారిలో ఒంటరి తనం భావనను పెంచుతోంది. ఇలా జీవిస్తున్న వారు 36.78 శాతం ఉన్నారు.

కుటుంబంతో కలిసి ఉంటున్న వారి విషయంలోనూ 27.3 శాతం వృద్ధులు.. కుటుంబ సభ్యులెవరూ పెద్దగా పట్టించుకోక పోవడంతో నలుగురిలో ఉండి ఒంటరితనాన్ని అనుభవిస్తున్నారు.

19.06% అనారోగ్యం కారణంగా, 12 % సామాజికంగా సంబంధాల్లేక ఏకాకులవుతున్నారు.

ప్రతి ఐదుగురిలో ఒకరికి ఒంటరితనం వల్ల మానసికసమస్యలతో కౌన్సెలింగ్ తప్పనిసరి అవుతోంది.

# శతమానం భవతి

ముప్పై ఏళ్లకి ఆయాసం, నలభై ఏళ్లకి నీరసం.. ఇటీవల చాలామందిలో చూస్తున్న పరిస్థితి ఇది. ఇక యాభయ్యో పడిలో పడితే గుప్పెడు మాత్రలు మింగుతూ ఇంటిపట్టున కృష్ణారామా అనుకుంటూ కూర్చోవలసిందే! మన దగ్గర ఇలా ఉంటే జపాన్ దగ్గరున్న 'ఒకినావా' దీవి వాసులు మాత్రం శతాధికవృద్ధులుగా ప్రపంచ ప్రఖ్యాతి పొందుతున్నారు. అక్కడి 'జిరోమాన్ కిమురా' అనే ఓ శతాధిక వృద్ధుడు ఏకంగా 116 ఏళ్లదాకా బతికి ఇటీవల కొత్త రికార్డు సృష్టించాడు. ఇతనికి ముందు మిసావో ఒకావా అనే మహిళ 115 ఏళ్లు జీవించిన శతాధికురాలిగా పేరు తెచ్చుకుంది. జపనీయులు వందేళ్లు జీవిస్తూ పేరు తెచ్చుకుంటే, ఒకినావా వాసులు ఏకంగా సెంచరీ కూడా దాటేసి ప్రపంచాన్ని ఆశ్చర్యపరుస్తున్నారు. అయితే వీళ్లింత సుదీర్ఘకాలం జీవించటం వెనకో ఆరోగ్య రహస్యం ఉంది. అదే...'ఒకినావా డైట్'.

ఒకినావా అనేది జపాన్‌లోని ఓ దీవి. ఈ దీవిలోని వాళ్లంతా నిండు నూరేళ్లపాటు జీవించి ప్రపంచాన్ని ఆశ్చర్యపరిచారు. మరి దీర్ఘాయుష్షు కోసం వీళ్లంతా ఏం తిన్నారు? ఆ వివరాలు తెలియాలంటే ఒకినావా ఆహారశైలి గురించి తెలుసుకోవాలి.

ఒకినావా 'చిలకడ దుంప'

ఒకినావా ద్వీపంలో ఇప్పుడు కనిపించే శతాధిక వృద్ధులందరూ 1903 – 1914 మధ్యకాలంలో పుట్టినవాళ్లే! వీళ్ల జీవితంలో మొదటి పావు భాగం వరకు... అంటే 1940 వరకూ ఎక్కువ శాతం, దాదాపు 60 శాతం క్యాలరీలను ఒకే ఒక పదార్థం నుంచే తీసుకున్నారు. అదే 'ఐమో'. ఐమో అనేది ఒకినావా ద్వీపంలోని చిలకడ దుంప. వంకాయ లేదా పసుపుపచ్చ రంగులో ఉండే ఈ స్వీట్ పొటాటో 400 ఏళ్లకు పూర్వం అమెరికా నుంచి ఈ దీవికి తరలి వచ్చింది. దీన్లో అత్యధిక ఫ్లావనాయిడ్స్, విటమిన్ సి, కెరోటినాయిడ్స్, ఆలస్యంగా ఖర్చయ్యే పిండి పదార్థాలున్నాయి.

తక్కువ క్యాలరీలు: ఒకినావా వాసులు జపనీయుల కంటే 20 శాతం తక్కువ క్యాలరీలున్న ఆహారం తింటారు. ఒక గ్రాము ఆహారానికి ఒక గ్రాము క్యాలరీ ఉండేలా చూసుకుంటారు. వాళ్ల బిఎమ్ఐ (బాడీ మాస్ ఇండెక్స్) సుమారుగా 20. దీన్నిబట్టి క్యాలరీలను కంట్రోల్ చేస్తే బరువు అదుపులో ఉండటంతోపాటు ఈ కింది ప్రయోజనాలు కూడా ఉన్నాయి. ఆరోగ్యం మెరుగవుతుంది... వృద్ధాప్యం ఆలస్యమవుతుంది.



ఒకినావాలు పళ్లు, కూరగాయలను గ్రీన్, ఆరెంజ్, ఎల్లో (జిఓవై)...ఈ మూడు రంగుల్లో వర్గీకరించుకుటారు. ఈ రంగుల్లో ఉండే పళ్లు, కూరగాయలు, దుంపలను మాత్రమే తింటారు. జిఓవై ఫుడ్‌లో విటమిన్ ఎ, విటమిన్ సి, బీటా కెరోటిన్, లుటీన్, గ్జాంథీన్ వంటి పోషకాలుంటాయి.

తక్కువ చక్కెర, కొవ్వులు: ఆరోగ్యాన్ని శుష్కింపజేసేవి చక్కెర, కొవ్వులే! కాబట్టి 'ఒకినావా డైట్'లో వీటికి స్వల్ప స్థానం ఉంటుంది. వీళ్ల దైనందిన ఆహారంలో 25 శాతం చక్కెర, కొవ్వులు ఉంటాయి. మిగతా 75 శాతం పప్పుధాన్యాలతో నిండి ఉంటుంది. కాబట్టే వీళ్లకు హృద్రోగాలు, గుండెపోట్లు రావు.

కూరగాయలు, సముద్రాహారం: ఎక్కువమంది ఒకినావాలు శాకాహారులే! వాళ్లుండే ప్రదేశం దీవి కాబట్టి వీళ్లలో కొందరు సముద్రాహారం కూడా తింటారు. అయితే తక్కువ మొత్తంలో చేపలు, ఎక్కువగా కూరగాయలు తింటారు. ఇక మాంసం, డైరీ ఉత్పత్తులు, గుడ్లకు సాధ్యమైనంత దూరంగా ఉంటారు. ఒకినావా డైట్ ఎంతో క్రమశిక్షణతో కూడుకున్నది. ఆరోగ్యానికి మేలు చేస్తూ ఆయుష్షుని కాపాడే పదార్థాలను ఆచితూచి ఎంచుకోబట్టే అక్కడివాళ్లకు అంత దీర్ఘాయుష్షు.

# ఆ వయసులో ఆసరా

వయసు మీరిన పెద్ద వాళ్లు ఇంట్లో ఉంటే వాళ్లని సౌకర్యంగా ఉంచాలి. సురక్షితంగా చూసుకోవాలి. అందుకు కొన్ని జాగ్రత్తలు తీసుకుంటే... వాళు అన్ని రకాలుగా సేఫ్‌జోన్‌లో ఉన్నట్టు భావిస్తారు.

బరువు తక్కువ ఉన్న చిన్న జగ్ నిండా నీళ్లు నింపి అందుబాటులో ఉంచాలి. నీళ్లు తరచుగా తాగుతుండమని చెప్పాలి వాళ్లకు. శరీరానికి సరిపడా నీటిని అందించడం వల్ల తలనొప్పులు, నిద్రలేమి, ఆకలి మందగించడం వంటి ఇబ్బందులు ఎదురు కావు. ఒక్క ముక్కలో చెప్పాలంటే మంచి నీళ్లు సరిపడా తాగితే బోలెడు అనారోగ్యాల్ని దరిచేరనీయకుండా జాగ్రత్తపడొచ్చు.

ఇంట్లో ఎక్కడపడితే అక్కడ అద్దాలు ఉంచొద్దు. ఆ అద్దాలు చూసి పెద్దవాళు తికమక పడే అవకాశం ఉంది. కొన్నిసార్లు వాళ్ల ప్రతిబింబాన్ని వాళ్లే గుర్తించలేని స్థితిలో ఉంటారు. అద్దం ముందు నడిచినప్పుడు కూడా గందరగోళ పడతారు. ఒకవేళ అద్దాలు పెట్టడం తప్పదంటే చిన్న అద్దాల్ని గోడల మీద కాస్త ఎత్తులో అమర్చాలి.

ఫోన్, రిమోట్ డయల్, నెంబర్ ప్యాడ్‌ల మీద అంకెలు, అక్షరాలు పెద్ద సైజులో ఉండాలి. ఇంట్లో డిజిటల్ క్లాక్స్ ఉంచాలి. సంప్రదాయ గడియారాల్లో కంటే డిజిటల్ క్లాక్స్‌లో చదవడం సులభంగా ఉంటుంది. ఇక వాళ్లు వేసుకునే దుస్తుల రంగుల విషయంలో కూడా జాగ్రత్త వహించాలి. నలుపు, లేత గోధుమరంగు, తెలుపు, క్రీం, ఆకుపచ్చ రంగులవి దస్తులు అయితే వాళ్ల బట్టల్ని వాళ్లు సులభంగా తీసుకోగలుగుతారు. వార్డ్‌రోబ్‌లో షర్ట్స్ అన్నీ ఒక పక్కకి, ప్యాంట్లు, షార్ట్స్, లుంగీలు మరో పక్కకి సర్దాలి. అలాగే చీరలు, స్కర్ట్స్ వంటివి ఒక పక్కన, బ్లౌజ్‌లు, కుర్తా టాప్స్ మరో పక్కన సర్దాలి. వాడని బట్టలు వార్డ్ రోబ్ నుంచి తీసేయాలి.

ఈ జాగ్రత్తలన్నింటితో పాటు ఇంట్లో మీరు తీసుకునే నిర్ణయాల్లో వాళ్లని కూడా భాగస్వాములు చేయాలి. ఇలా చేయడం వల్ల వయసు మీద పడటంతో తమకి ప్రాధాన్యత తగ్గింది అనే భావన వాళ్లలో తలెత్తదు. మరో ముఖ్యమైన విషయం వాళ్ల ముందు ఎక్కువ చాయిసలు ఉంచితే ఎంపిక చేసుకోవడంలో గందరగోళానికి గురయ్యే అవకాశం ఉంది. ఈ పరిస్థితి ఎదురుకాకుండా ఉండాలంటే వాళ్లకి నచ్చే వాటినుండి కొన్ని చాయిసలు ముందుపెట్టాలి. వాటి నుంచి ఎంపిక చేసుకోమని చెప్పాలి.

## ఒంటరితనం ఒడిలో...



ఇటీవల కాలంలో చాలామంది సీనియర్ సిటిజన్స్ తీవ్రమైన డిప్రషన్‌కు లోనవుతున్నారు. ముఖ్యంగా విదేశాల్లో ఉన్న పిల్లలు తల్లిదండ్రుల సంరక్షణా బాధ్యతను బంధువులు లేదా పనివాళ్ల చేతుల్లో పెట్టేస్తున్నారు. సీనియర్ సిటిజన్లలో పెరుగుతున్న డిప్రషన్‌కు ఇది ప్రధాన కారణమని మానసిక శాస్త్రవేత్తలు అభిప్రాయపడుతున్నారు. పిల్లలు దగ్గర లేక పనివాళ్ల దయాదాక్షిణ్యాల మీద సీనియర్ సిటిజన్లు ఆధారపడవలసి వస్తోంది. ఫలితంగా తీవ్రమైన ఒంటరితనాన్ని వీళ్లు ఫీలవుతున్నారు. కొందరు వృద్ధులైతే ఆ ఒంటరితనాన్ని భరించలేక ఆత్మహత్యలకు సైతం పాల్పడుతున్నారు. చండీఘడ్‌లో ఈ పరిస్థితులు బాగా కనిపిస్తున్నాయని మానిసిక నిపుణులు పేర్కొన్నారు. 'తల్లిదండ్రులు ఈ వయసులో పిల్లల నుంచి ప్రేమ, వాత్సల్యాలు, అండదండలు కోరుకుంటార'ని నిపుణులు చెప్తున్నారు. చండీఘడ్‌లో ఇలాంటి సీనియర్ సిటిజన్ బాధితుల సంఖ్య రెట్టింపు అయిందని గణాంకాలు చెప్తున్నాయి. చండిఘడ్‌లోని పోస్టు గ్రాడ్యుయేట్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ సంస్థకు చెందిన సైకియాట్రిస్టు నిపుణులు మాట్లాడుతూ గత తొమ్మిదేళ్ల కాలంలో చండీఘడ్‌లో ఒంటరితనంతో బాధపడుతున్న సీనియర్ సిటిజన్ల సంఖ్య రెట్టింపు అయిందని వెల్లడించారు. 2008 ఒపిడిలో నమోదైన సీనియర్ సిటిజన్ కేసులు 580 ఉండగా, 2016 నాటికి వీరి సంఖ్య రెట్టింపు అంటే 1,488 అయిందని చెప్పారు. 'గతంలో పిల్లలతో ఆసుపత్రికి వచ్చే సీనియర్ సిటిజన్లు ఇప్పుడు సర్వెంట్లతో వస్తున్నారు. మానసిక సమస్యలతోపాటు ఆరోగ్య సమస్యలు కూడా వీరిని బాధిస్తుంటాయి. దీంతో ఒంటరిగానే వైద్యుల వద్దకు వీళ్లు వెళ్లాల్సివస్తోంది' అని మానసిక వైద్యులు ఒకరు తెలిపారు. అలాగే సీనియర్ సిటిజన్లు ఎక్కువగా డెమన్షియా అనే మానసిక సమస్యతో బాధపడుతున్నారు. ఇలాంటి సమస్యలు తలెత్తకుండా ఉండాలంటే సీనియర్ సిటిజన్లకు నిత్యం ఫిజికల్ యాక్టివిటీ, మెంటల్ యాక్టివిటీ అవసరమని నిపుణులు తేల్చారు. కథలు చెప్పడం, కొత్త సాంకేతిక పరికరాలను వాడడం వంటి పనుల్లో వారి బ్రెయిన్లను బిజీగా ఉంచితే వారు ఒంటరితనాన్ని అధిగమించగలరు. సమాజ సేవలో సైతం పాలుపంచుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. 'రిటైర్డ్ లైఫ్ గడపకుండా తమ హాబీలను కొనసాగిస్తూ నిత్యోత్సాహంగా ఉండాలి. ఇలా చేయడం వల్ల వాళ్లు నిరంతరం యంగ్‌గా ఉంటారు. అప్పుడు తమది ఓల్డ్ ఏజ్ కాదు... 'గోల్డ్ ఏజ్' అని వాళ్లు అనుకుంటారు' అని మానసిక నిపుణులు వ్యాఖ్యానిస్తున్నారు.

## మలివయస్సుకి పీచు రక్షణ!

యాభై సంవత్సరాలకి ముందు ఎలాంటి ఆహారం తీసుకున్నా, యాభై దాటిన తరువాత మాత్రం తాము తీసుకునే ఆహారంలో కచ్చితంగా పీచు ఉండే విధంగా చూసుకోవాలి అంటున్నారు ఆస్ట్రేలియా యూనివర్శిటీ పరిశోధకులు. యాభై నుంచి డెబ్బై సంవత్సరాల మధ్య వయస్సుగల సుమారు 1500 మంది మీద వీరు సుదీర్ఘ కాలం పాటు అధ్యయనం నిర్వహించారు. వీరిలో కొందరికి మామూలు ఆహారం అందించారు. మిగతా వారికి పీచు అధికంగా కలిగిన ఆహారాన్ని అందించారు. కొన్ని రోజుల అనంతరం వీరిని పరిశీలించగా, పీచు పదార్థాలు ఎక్కువగా తీసుకున్న వారిలో ఎక్కువమంది మునుపటి కన్నా మరింత ఆరోగ్యంగా ఉండగా, పీచు తీసుకోని వారిలో రకరకాల ఆరోగ్య సమస్యలు వీరి దృష్టికి వచ్చాయి. అవన్నీ సాధారణంగా వయస్సురీత్యా వచ్చే సమస్యలే అయినా, పీచు పదార్థాలు ఎక్కువగా తీసుకోవడం వలన వాటి బారి నుంచి చాలా వరకూ తప్పించుకోవచ్చు అని పరిశోధనాకారులు అంటున్నారు.

# కాళ్ల మీద కన్నేయండి!

కొన్ని ఆరోగ్య సమస్యలు చాప కింద నీరులా శరీరాన్ని కుదేలు చేస్తాయి. అలాంటివాటిలో 'వెరికోజ్ వెయిన్స్' ఒకటి. అయినా 'ఆ సమస్య మనకెందుకొస్తుందిలే! మనమేం వృద్ధులం కాదు, కాయకష్టం చేసుకునేవాళ్లం కాదు' అనుకుంటున్నారా? కానీ ఇది 14 నుంచి 90 లోపు వయసున్న ఎవరికైనా, ఎప్పుడైనా రావొచ్చు. పురుషులతో పోలిస్తే స్త్రీలలోనే ఈ సమస్య ఎక్కువ. శ్రమజీవులకే కాదు, ఇంటి పట్టున ఉండేవాళ్లలోనూ ఈ ఇబ్బంది తలెత్తవచ్చు. వెరికోజ్ వెయిన్స్ సర్వసాధారణమైన సమస్య. ప్రపంచవ్యాప్తంగా 20% మంది ఈ సమస్యతో బాధపడుతున్నారంటే ఇది ఎంత సాధారణమైనదో అర్థం చేసుకోవచ్చు. అసలీ సమస్య ఎందుకు తలెత్తుతుంది? దీనికి కారణాలేంటి?

వెరికోజ్ వెయిన్స్ అంటే?

కాళ్లలో రెండు రకాల సిరలుంటాయి. పైకి కనిపించే 'సూపర్‌ఫిషియల్ వెయిన్స్', చర్మం అడుగున 'డీప్ వెయిన్స్' అనే రెండు రకాల సిరల్నమాట. వీటిలో చర్మం అడుగున ఉండేవి మన కళ్లకు కనిపించవు. ఉబ్బినట్టు కనిపించేవి సూపర్‌ఫిషియల్ వెయిన్స్ మాత్రమే! అయితే ఈ రెండు రకాల సిరలూ కాళ్ల నుంచి రక్తాన్ని గుండెకు చేరవేస్తూ ఉంటాయి. ఆ మార్గంలో కవాటాలు చెడిపోతే రక్తం పూర్తిగా పైకి ఎగబాకలేక కాళ్లలోనే నిలిచిపోతూ ఉంటుంది. సిరల్లో ఉండే వన్ వే వాల్వ్‌లు రక్తం పైకి వెళ్లాక మూసుకోవాలి. కానీ అవి చెడిపోవడం వల్ల రక్తం పైకి వెళ్లకుండా కిందకే వచ్చేస్తుంది. పైకి కనిపిస్తే వాటిని తేలికగానే కనిపెట్టవచ్చు. కానీ కొందరికి డీప్ వెయిన్స్ ఉబ్బుతాయి. వీటిని కనిపెట్టడం కష్టం.

ప్రారంభంలోనే కనిపెట్టాలి!

చర్మం అడుగున ఉండే వెరికోజ్ వెయిన్స్ ఉబ్బితే స్పష్టంగా కనిపిస్తాయి. కానీ పిక్కల లోపలి సిరలు ఉబ్బితే కంటికి ఏమీ కనిపించదు. కాబట్టే ఈ మధ్య కాలంలో ఈ సమస్యను వెరికోజ్ వెయిన్స్‌గా సంబోధించడానికి బదులు 'వీనస్ ఇన్‌కాంపిటెన్స్' అంటున్నారు. వీనస్ ఇన్‌కాంటినెన్స్ అంటే... ఓ సమస్య కారణంగా సిరలు పని చేయడం మానేయడం. అయితే ఏ సిరలు ఉబ్బినా సమస్య తాలూకు లక్షణాలు కొన్ని ఉంటాయి. అవేంటంటే...

కాళ్లు నల్లబారడం

అరగంట లేదా గంటపాటు నిలబడితే కాళ్లలో నొప్పి, కాళ్లు లాగుతూ ఉండడం

కాళ్లు బరువనిపించడం

సాయంకాలమవుతున్నకొద్దీ కాళ్లు లాగేస్తూ ఉండడం, వాయడం, నొక్కించుకోవాలనిపించడం.

పాదాల్లో పుండ్లు

చర్మం రంగు మారి, పొట్టు రాలడం

ఇవీ కారణాలు!

వెరికోజ్ వెయిన్స్ తలెత్తడానికి ఇదీ కారణం అని నిర్దిష్టంగా చెప్పలేం! కానీ వంశపారంపర్యంగా సంక్రమించే గుణం దీనికుంది. అలాగే జన్యువుల్లో లోపాల వల్ల కూడా కొందర్లో ఈ సమస్య కనిపించవచ్చు. అయితే ఒకసారి ఈ సమస్య మొదలైతే ఎక్కువసేపు నిలబడి ఉద్యోగాలు చేసే టీచర్లు, ట్రాఫిక్ కానిస్టేబుళ్లు మొదలైన వాళ్లలో సమస్య మరింత తీవ్రమవుతుంది. అంతకు ముందువరకూ ఈ సమస్య లేకపోయినా కొత్తగా మొదలైతే కూడా ఇది క్రమేపీ పెరుగుతూ పోతుంది. అలాగే ఊబకాయుల్లో కూడా ఈ సమస్య తలెత్తే అవకాశం ఉంటుంది. వెరికోజ్ వెయన్స్ రాకుండా ఉండాలంటే పిక్క భాగం కదులుతూ ఉండాలి. కానీ ఎక్కువ సమయం పాటు కూర్చునే ఉద్యోగాలు చేయడం, ఇంట్లో ఉన్నప్పుడు కూడా ఎక్కువగా విశ్రాంతిలో గడపడం వల్ల పిక్క భాగానికి తగిన వ్యాయామం దొరకట్లేదు. ఇలాంటి సెడెంటరీ లైఫ్ స్టయిల్ వల్ల కూడా వెరికోజ్ వెయిన్స్ సమస్య మొదలవ్వొచ్చు.

వెరికోజ్ వెయిన్స్ రాకుండా!

వెరికోజ్ వెయిన్స్ వచ్చే వీలుండే జన్యువులు కలిగి ఉంటే ఈ సమస్య కచ్చితంగా వస్తుంది. తల్లితండ్రుల నుంచి పిల్లలకూ ఇది సంక్రమించవచ్చు. అయితే ఈ ఇబ్బంది తలెత్తకుండా ఉండాలంటే వెరికోజ్ వెయిన్స్ వచ్చే వీలున్న వాళ్లు, కొన్ని ఆరోగ్యపరమైన అలవాట్లను అలవరుచుకుంటే కొంత మేరకు నియంత్రించవచ్చు. అలాగే వెరికోజ్ వెయిన్స్ వచ్చినా, అది మరింత తీవ్రతరం కాకుండా కూడా నియంత్రించుకోవచ్చు. వంశపారంపర్యంగా సంక్రమించే వీలు లేకపోయినా నిలబడి ఉద్యోగాలు చేసేవాళ్లు, ఎక్కువ సమయంపాటు కూర్చుని ఉద్యోగాలు చేసేవాళ్లు కాలి పిక్కలు కదిలేలా కొన్ని జాగ్రత్తలు తప్పక పాటించాలి. అవేంటంటే....

నిలబడి ఉద్యోగాలు చేసేవాళ్లు ప్రతి పది నిమిషాలకోసారి పది అడుగులు అటూ ఇటూ నడవాలి. ఇలా ప్రతి పది నిమిషాలకూ చేస్తూ ఉండాలి.

టీచర్లు ఉన్న చోటనే నిలబడకుండా క్లాస్‌రూమ్‌లో అటూ ఇటూ నడుస్తూ ఉండాలి.

స్థూలకాయుల్లో వెరికోజ్ వెయిన్స్ వచ్చే అవకాశాలు 30 నుంచి 40% ఎక్కువ. కాబట్టి బరువు తగ్గించుకోవాలి.

ఎక్కువ సమయంపాటు కూర్చుని ఉద్యోగం చేసేవాళ్లు కూడా కూర్చున్న చోటే కాలి పిక్కలు కదిలే వ్యాయామాలు చేయాలి. ప్రతి అరగంటకూ లేచి కనీసం 5 నిమిషాలపాటైనా నడుస్తూ ఉండాలి.

స్నానం చేస్తున్న ప్రతిసారీ కాళ్ల మీద దృష్టి పెట్టాలి. రంగు మారుతున్నాయేమో గమనించాలి.

నిర్లక్ష్యం చేస్తే?

విదేశాలతో పోలిస్తే మన దేశంలో వెరికోజ్ వెయిన్స్ మీద అవగాహన తక్కువ. కాబట్టే సమస్య తీవ్రమైన తర్వాత వైద్యులను కలుస్తూ ఉంటారు. వెరికోజ్ వెయిన్స్ వల్ల కాళ్ల నొప్పులుంటాయి. కాబట్టి ఆ నొప్పులతో కొందరు నడకను పూర్తిగా తగ్గించేస్తారు. దాంతో సమస్య మరింత తీవ్రమవుతుంది. ఈ సమస్యను నిర్లక్ష్యం చేస్తే...

కాళ్ల మీద చర్మం నల్లగా మారి, అందవిహీనంగా తయారవుతుంది. ఈ దశను నిర్లక్ష్యం చేస్తే కాళ్ల మీద పుండ్లు ఏర్పడతాయి.

ఉబ్బిన సిరల్లో రక్తం గడ్డలు ఏర్పడి (థ్రోంబోసిస్) గుండెకు చేరుకుని గుండె పోటుకు దారితీస్తాయి.


రక్తసరఫరా సరిగా జరగదు కాబట్టి తీవ్రమైన ఇన్‌ఫెక్షన్లూ కలగొచ్చు.

గర్భిణుల్లో!

30 నుంచి 50 ఏళ్ల లోపు మహిళల్లో వెరికోజ్ వెయిన్స్ సమస్య మొదలవ్వొచ్చు. మరీ ముఖ్యంగా గర్భిణుల్లో ఈ ఇబ్బంది తలెత్తే అవకాశాలు ఎక్కువ. గర్భంతో ఉన్నప్పుడు పెరిగిన శరీర బరువు వల్ల కాళ్లలోని సిరల మీద ఒత్తిడి పడుతుంది. దాంతో వెరికోజ్ వెయిన్స్ వచ్చే అవకాశాలు పెరుగుతాయి. మరీ ముఖ్యంగా తల్లితండ్రుల్లో ఎవరికైనా వెరికోజ్ వెయిన్స్ ఉంటే గర్భిణులు మరింత అప్రమత్తంగా ఉండాలి. గర్భంతో ఉన్నా వైద్యుల సూచనల మేరకు పిక్కల కదలికలు పెంచే వ్యాయామాలు క్రమం తప్పకుండా చేయాలి. కొందరు గర్భిణుల్లో గర్భంతో ఉన్నప్పుడు కనిపించే వెరికోజ్ వెయిన్స్ ప్రసవం తర్వాత తగ్గిపోవచ్చు. ఇంకొందరికి ప్రసవం తర్వాత కూడా కొనసాగవచ్చు.

కాళ్ల మీద పుండ్లు

మధుమేహంతో సంబంధం లేని 'నాన్ డయాబెటిక్ అల్సర్లు' వెరికోజ్ వెయిన్స్ వల్లే ఏర్పడతాయి. ఈ సమస్యను పుండుగానే చూస్తారే తప్ప అది ఏర్పడడానికి కారణం గురించి ఆలోచించరు. చర్మం రంగు మారితే చర్మ వైద్యులను కలిసి, పైపూతలు, ఆయింట్‌మెంట్లు పూయడం చేస్తుంటారు. పుండు పడితే యాంటీబయాటిక్ క్రీమ్‌లు వాడుతూ ఉంటారు. ఇలా వెరికోజ్ వెయిన్స్ వల్ల ఏర్పడిన పుండ్లు నిర్లక్ష్యానికి గురై మరీ పెద్దవైతే పూర్తిగా కాలే తొలగించాల్సిన దుఃస్థితికీ దారితీయొచ్చు. కాబట్టి అకారణంగా కాళ్ల మీద పుండ్లు ఏర్పడితే ఏమాత్రం నిర్లక్ష్యం చేయకుండా వైద్యులను సంప్రతించాలి.



7 'ఎండోవీనస్ లేజర్ సర్జరీ'తో సత్ఫలితం!

వెరికోజ్ వెయిన్స్ సమస్య మందులతో తగ్గదు. కాళ్ల మీద వచ్చిన నలుపును ఎటువంటి ఆయింట్‌మెంట్లు, నూనెలూ తగ్గించలేవు. ఇలా చేయకూడదు కూడా! వెరికోజ్ వెయిన్స్‌ను తగ్గించాలంటే 'కన్జర్వేటివ్ లేదా సర్జికల్' పద్ధతులనే అవలంబించాలి. కన్జర్వేటివ్ మెథడ్‌లో వెరికోజ్ వెయిన్స్ సమస్య తీవ్రం కాకుండా కొన్నాళ్లపాటు సాక్స్ వేసుకోవచ్చు. సాక్స్‌కు బదులుగా చేతికందిన గుడ్డలు కట్టేయకూడదు. మెడికేటెడ్ సాక్స్ వేసుకుంటేనే సిరల మీద ఒత్తిడి పడుతుంది. సాక్స్ పద్ధతి కూడా ప్రారంభదశలో ఉన్న వెరికోజ్ వెయిన్స్‌కే పని చేస్తుంది. సాక్స్ కొంతవరకూ సమస్యను కంట్రోల్ చేస్తుంది కానీ నయం చేయదు. ఎప్పుడు సాక్స్ వేయడం మానేస్తే అప్పుడు తిరిగి వెరికోజ్ వెయిన్స్ ఉబ్బడం మొదలు పెడతాయి. కాబట్టి శాశ్వతంగా ఈ సమస్య తొలగించుకోవాలంటే లేజర్ సర్జరీని ఆశ్రయించాలి. పాత రోజుల్లో ఉబ్బిన సిరలను కత్తిరించి తీసేసేవాళ్లు. దీని ఫలితం 60 శాతమే! ఈ సర్జరీలో మత్తు ఇచ్చి, కోసి, సిరలను తీసేస్తారు. కాబట్టి కుట్లు పడతాయి. ఎక్కువ రోజులు ఆస్పత్రిలో ఉండాలి. కోలుకోవడానికి కూడా ఎక్కువ సమయం పడుతుంది. ఈ సర్జరీకి ప్రత్యామ్నాయంగా లేజర్ సర్జరీ ప్రస్తుతం అందుబాటులోకొచ్చింది. దీన్లో వెరికోజ్ వెయిన్స్‌ను నిర్ధారించుకోవడం కోసం వాడే స్కానింగ్ మిషన్‌ను ఆపరేషన్ థియేటర్‌లోకి తీసుకెళ్లి, ఏ సిరలు పని చేయట్లేదో వాటిలోకి లేజర్ ఫైబర్‌ను పంపిస్తారు. ఆ సన్నని ఫైబర్ ద్వారా చిన్న జల్లెడను పంపించి, కవాటాలు తిరిగి మూసుపోకుండా నియంత్రిస్తారు. 15 నిమిషాలు పట్టే ఈ సర్జరీ తర్వాత గంటకే ఇంటికెళ్లిపోవచ్చు. మరుసటి రోజు నుంచే పనులన్నీ చేసుకోవచ్చు.

వెరికోజ్ వెయిన్స్ అంటే బయటకి ఉబ్బిన రక్తనాళాలు కనిపించాలి అనుకుంటారు. కానీ అది అపోహ మాత్రమే! కేవలం 25% మందిలో మాత్రమే ఉబ్బిన సిరలు బయటకి కనిపిస్తాయి. మిగతా వాళ్లలో అంతర్గతంగా ఉబ్బి ఉంటాయి.

వెరికోజ్ అనే లాటిన్ పదానికి 'ఉబ్బడం' అని అర్థం. ఆకారం మార్చుకుని పెద్దగా తయారైన సిరలను 'వెరికోజ్ వెయిన్స్' అంటారు.

కాళ్లు నలుపెక్కుతాయి..

సిరలు ఉబ్బుతాయి.. కొద్దో గొప్పో నొప్పి ఉంటుంది.. చూడడానికి ఎబ్బెట్టుగా ఉన్నా అంతగా ఇబ్బంది లేదని నిర్లక్ష్యం చేస్తాం! కానీ 'వెరికోజ్ వెయిన్స్'ను ఆదమరిస్తే



# అన్న కెరీర్ కోసం తమ్ముడు త్యాగమా?




తమిళ సూపర్ స్టార్ ధనుష్ కోలీవుడ్ లో వరుస విజయాలతో జోష్ లో ఉన్న సంగతి తెలిసిందే. కానీ ఇంతలోనే ఊహించని ఓ డిజాస్టర్ ని ఎదుర్కొన్నాడు. ఇటీవల ఓటీటీలో రిలీజైన %--%జగమే తంత్రం%--%(జగమే తందిరం) విషయంలో తానొకటి తలిస్తే అన్న చందం అయ్యింది. కార్తీక్ సుబ్బరాజు దర్శకత్వం వహించిన ఈ సినిమా ధనుష్ కెరీర్ లో రాంగ్ ఛాయిస్ అని ప్రూవైంది. ప్రస్తుతం అతడు అవెంజర్స్ దర్శకద్వయం రస్సో బ్రదర్స్ తెరకెక్కిస్తున్న ది గ్రే మ్యాన్ అనే హాలీవుడ్ చిత్రంలో నటిస్తున్నాడు. అమెరికాలో ఈ మూవీ చిత్రీకరణను ముగించుకుని తొందర్లోనే తదుపరి తమిళ చిత్రంపైనా దృష్టి సారించనున్నాడు. ధనుష్ అమెరికా నుంచి రాగానే తన సోదరుడు సెల్వరాఘవన్ తెరకెక్కించే మూవీలో నటించేందుకు సిద్ధమవుతున్నారు. సెల్వరాఘవన్ తదుపరి చిత్రం నానే వరువెన్ ఈ ఏడాది ప్రారంభంలోనే ఈ మూవీని ప్రకటించారు. ఈ ఏడాది ఆగస్టు 20 నుండి ప్రారంభిస్తారు. యాక్షన్ థ్రిల్లర్ కథాంశంతో తెరకెక్కనున్న ఈ చిత్రాన్ని కలైపులి ఎస్. థాను నిర్మిస్తారు. ధనుష్ ని హీరోగా పరిచయం చేస్తూ సెల్వరాఘవన్ తుల్లువధో ఇళమై తెరకెక్కించారు. ఆ తరవాత కాదల్ కొండెయిన్- పుదుపేట్టై- యారాడి నీ మోహిని- మయక్కం ఎన్నా చిత్రాలకు కలిసి పని చేశారు. ఇవన్నీ విజయవంతం అయిన సంగతి తెలిసిందే. అయితే అన్న సెల్వ రాఘవన్ కెరీర్ ఇటీవల డైలమాలో ఉన్న సంగతి తెలిసిందే. ఆ క్రమంలోనే తన కోసం ధనుష్ ఓ మూవీ చేయదలిచారా? అన్నది ఆసక్తిగా మారింది. ధనుష్ ప్రస్తుతం ఆనంద్ ఎల్ రాయ్ దర్శకత్వంలో అట్రాంగి రే అనే త్రిభాషా చిత్రంలోనూ నటిస్తున్నారు. ఇటీవల శేఖర్ కమ్ములతో ఓ మూవీని ప్రకటించారు. అలాగే మరో మూడు చిత్రాలు క్యూలో ఉన్నాయి. తమిళ గ్యాంగ్ స్టర్ డ్రామా జగమే తందిరమ్ నెట్ ఫ్లిక్స్ లో ప్రసారం అవుతున్న సంగతి తెలిసిందే.

# బాలీవుడ్ సూపర్ హీరో క్రేజీ లైనప్..!

బాలీవుడ్ సూపర్ హీరో హృతిక్ రోషన్.. గురించి సినీ ప్రేక్షకులకు ప్రత్యేకమైన ఇంట్రడక్షన్ అవసరం లేదు. అందులోనూ తెలుగు ప్రేక్షకులకు హృతిక్.. క్రిష్ గా బాగా పరిచయం. హృతిక్ తెరపై కనిపించి దాదాపు రెండేళ్ళు పూర్తవుతుంది. తదుపరి సినిమా ఎప్పుడెప్పుడు వస్తుందా అని ఫ్యాన్స్ వెయిట్ చేస్తున్నారు. అయితే ఈసారి హృతిక్ భారీ సినిమాలే లైనప్ చేసుకున్నాడు. సాధారణంగా హృతిక్ మూవీస్ అప్పుడప్పుడు తెలుగులో కూడా డబ్ వెర్షన్ లో రిలీజ్ అవుతుంటాయి. కానీ క్రిష్ సినిమాతో హృతిక్ తెలుగు ప్రేక్షకులకు బాగా దగ్గరయ్యాడు. ఇప్పటికే ఇండియన్ సూపర్ మ్యాన్ అంటే క్రిష్ సిరీస్ మాత్రమే. అయితే ఫిట్నెస్ కు ఐకాన్ లా కనిపిస్తుంటాడు హృతిక్. ఫిట్నెస్ తో పాటు హృతిక్.. డాన్స్ కూడా అద్భుతంగా చేస్తాడనే విషయం అందరికి తెలిసిందే. హృతిక్ ఏ సినిమాలో నటించినా మినిమం డాన్స్ స్పెషల్ గా హైలైట్ అవుతుంది. అయితే హృతిక్ సోషల్ మీడియాలో కూడా చాలా యాక్టీవ్. ఎప్పటికప్పుడు తనకు సంబంధించి విషయాలు ఫ్యాన్స్ తో షేర్ చేసుకుంటాడు. ప్రస్తుతం హృతిక్ సినిమాల గురించి ఇండస్ట్రీ వర్గాలలో చర్చలు జరుగుతున్నాయి. ఈ స్టార్ హీరో చేతిలో ప్రెసెంట్ నాలుగు బిగ్ ప్రాజెక్ట్స్ ఉన్నట్లు తెలుస్తుంది. అందులో ఒకటి క్రిష్ సిరీస్ లో క్రిష్-4 కూడా ఉంది. అయితే ప్రస్తుతం వార్ సినిమా సీక్వెల్లో కూడా నటిస్తున్నాడు. అలాగే యాక్షన్ మూవీస్ డైరెక్టర్ సిద్ధార్థ్ ఆనంద్ దర్శకత్వంలో ఫైటర్ మూవీ చేస్తున్నాడు. ఫస్ట్ టైం దీపికా పదుకొనే హృతిక్ సరసన హీరోయిన్ గా నటిస్తోంది. ఇదిలా ఉండగా.. ఈ సినిమాల అనంతరం హృతిక్ తమిళ సూపర్ హిట్ రీమేక్ మూవీలో నటించనున్నాడు. మాధవన్ - విజయ్ సేతుపతి కాంబినేషన్ లో తెరకెక్కిన 'విక్రమ్ వేద' సినిమాలో కనిపించనున్నాడు. ఈ బాలీవుడ్ రీమేక్ సినిమాకు కూడా ఒరిజినల్ డైరెక్టర్స్ పుష్కర్ గాయత్రి దర్శకత్వం వహించనున్నారు. అంతేగాక కొంతకాలంగా హృతిక్ ఈ సినిమాకోసం వర్కౌట్స్ ప్రారంభించాడని తెలుస్తుంది. అసలు విషయం ఏంటంటే.. హృతిక్ కెరీర్లో ఇది 25వ సినిమా కావడం విశేషం. మొత్తానికి భారీ లైనప్ సెట్ చేసుకున్నాడు ఈ యాక్షన్ హీరో.



# అమీర్ సెట్స్ లో అడుగు పెట్టబోతున్న అక్కినేని




నిన్నామొన్నటి వరకు సొంత ఇండస్ట్రీ మీదనే ఫోకస్ పెట్టేవారు సౌత్ హీరోలు. కానీ.. ఇప్పుడు ట్రెండ్ మారింది. నేషనల్ లెవెల్లో ఫేమస్ అయ్యేందుకు తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. మార్కెట్ ను పెంచుకోవడం.. తద్వారా రెమ్యునరేషన్ పెంచుకోవడంతోపాటు.. దేశవ్యాప్తంగా గుర్తింపు తెచ్చుకోవడం అనే మూడు టార్గెట్లను పెట్టుకొని ఫ్యూచర్ ప్రాజెక్టులు ప్లాన్ చేస్తున్నారు. టాలీవుడ్లో టాప్ హీరోలుగా ఉన్నవారంతా.. అప్ కమింగ్ మూవీస్ ను పాన్ ఇండియా రేంజ్ లో ప్లాన్ చేస్తుండడం కూడా ఇందులో భాగమే. ఈ విధంగా సౌత్ లోని ఇతర ఇండస్ట్రీలతోపాటు బాలీవుడ్ లోనూ జెండా పాతేందుకు ట్రై చేస్తున్నారు. అయితే.. అక్కినేని వారసుడు నాగ చైతన్య నేరుగా బాలీవుడ్ లోనే అడుగు పెడుతుండడం విశేషం. మిస్టర్ పర్ఫెక్ట్ అమీర్ ఖాన్తో కలిసి చైతూ స్క్రీన్ షేర్ చేసుకోబోతున్న సంగతి తెలిసిందే. అమీర్ అప్ కమింగ్ మూవీ 'లాల్ సింగ్ చద్దా'లో కీలక పాత్ర పోషిస్తున్న చైతూ.. జులైలో సెట్స్ లో అడుగు పెట్టబోతున్నట్టు సమాచారం. మహారాష్ట్ర ప్రభుత్వం ఈ మధ్యనే షూటింగులకు అనుమతి ఇచ్చిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో జులై ఫస్ట్ వీక్ లో అమీర్తో కలిసి షూట్ లో పాల్గొనబోతున్నాడు చైతూ. ఈ షూట్ కోసం బల్క్ డేట్స్ కేటాయించాలని చైతూను అమీర్ ఖాన్ కోరినట్టు తెలుస్తోంది. ఈ మూవీలో నాగ చైతన్య ఆర్మీ ఆఫీసర్గా కనిపిస్తారని టాక్. ఇప్పటి వరకూ చూడని పవర్ ఫుల్ రోల్ లో చైతూ కనిపిస్తాడని సమాచారం. మరి అక్కినేని వారబ్బాయి బాలీవుడ్లో ఎలాంటి ఫీట్ నమోదు చేస్తాడో చూడాలి. కాగా.. తెలుగులో నాగ చైతన్య రెండు ప్రాజెక్టులో లైన్లో ఉన్నాయి. ఫీల్ గుడ్ డైరెక్టర్ శేఖర్ కమ్ముల తెరకెక్కించిన 'లవ్ స్టోరీ' రిలీజ్ కు సిద్ధంగా ఉంది. దీని తర్వాత 'థాంక్యూ' చిత్రం కూడా రాబోతోంది.

# ఆదిపురుష్ 'హనుమంతుడు'గా పాపులర్ యాక్టర్..??




పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ కథానాయకుడుగా ప్రస్తుతం ఇండస్ట్రీలో భారీ సినిమాలు తెరకెక్కుతున్న సంగతి తెలిసిందే. అందులో ముందుగా మాస్ యాక్షన్ డైరెక్టర్ ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో సలార్.. బాలీవుడ్ డైరెక్టర్ ఓం రౌత్ దర్శకత్వంలో ఆదిపురుష్ సినిమాలు రూపుదిద్దుకుంటున్నాయి. కేజీఎఫ్ సిరీస్ తర్వాత ప్రశాంత్ నీల్ తో ప్రభాస్ సలార్ మూవీ ప్రకటించే సరికి ఒక్కసారిగా ఆశ్చర్యపోయారు డార్లింగ్ ఫ్యాన్స్. అదేవిధంగా బాలీవుడ్ డైరెక్టర్ ఓం రౌత్ తో ఆదిపురుష్ ప్రకటించి మరో బిగ్ సర్ప్రైజ్ ఇచ్చాడు. ఈ రెండు సినిమాలు ప్రస్తుతం షూటింగ్ దశలో ఉన్నాయి. అయితే సలార్ గాని.. ఆదిపురుష్ గాని ఈ రెండు సినిమాలకు సంబంధించి ఎలాంటి కొత్త కబురు తెలిసినా డార్లింగ్ అభిమానులకు పండగే అవుతుంది. ఓవైపు లాక్ డౌన్ ఎత్తివేయడంతో సలార్ - ఆదిపురుష్ సినిమాలు షూటింగ్ జరిపేందుకు సన్నద్ధం అవుతున్నాయి. అయితే మేకర్స్ ఆల్రెడీ సినిమాలకు సంబంధించి ఎప్పటికప్పుడు అప్డేట్స్ ఇస్తూనే ఉన్నారు. తాజాగా ఆదిపురుష్ సినిమా గురించి ఓ వార్త సోషల్ మీడియాలో హల్చల్ చేస్తోంది. అదేంటంటే.. ఆదిపురుష్ రామాయణం నేపథ్యంలో తెరకెక్కుతుండగా ప్రభాస్ శ్రీరాముడు పాత్రలో కనిపించనున్నాడు. అలాగే సీత పాత్రలో కృతిసనన్.. రావణుడుగా సైఫ్ అలీఖాన్.. లక్ష్మణుడుగా సన్నీ సింగ్ నటిస్తున్నారు. అయితే తాజాగా సినిమాలో మరో కీలకపాత్ర గురించి ప్రచారం జరుగుతుంది. అదేంటంటే.. హనుమంతుడు క్యారెక్టర్ ఎవరు చేయబోతున్నారని చర్చలు మొదలయ్యాయి. మరి త్వరలోనే ఆదిపురుష్ నుండి కొత్త అప్డేట్స్ రాబోతున్నాయని ఫ్యాన్స్ ఎక్సపెక్ట్ చేస్తున్నారు. అందులోను హనుమాన్ క్యారెక్టర్ అనేసరికి ప్రస్తుతం బాలీవుడ్ వర్గాలలో తానాజీ ఫేమ్ దేవదత్ నాగే పేరు బలంగా వినిపిస్తుంది. మరాఠీలో మంచి క్రేజ్ ఉన్నటువంటి దేవదత్ పేరు ప్రస్తుతం మేకర్స్ లిస్టులో ఉన్నట్లు టాక్. చూడాలి మరి ఈ సినిమా త్వరలోనే ముంబైలో షూట్ ప్రారంభించనున్నారు.

# హైపర్ యాక్టీవ్ 'పుష్పారాజ్'.. క్రేజీ అప్డేట్!




టాలీవుడ్ స్టైలిష్ స్టార్ అల్లు అర్జున్.. స్టైలిష్ డైరెక్టర్ సుకుమార్ దర్శకత్వంలో పుష్ప అనే సినిమా చేస్తున్న విషయం తెలిసిందే. పాన్ ఇండియా లెవెల్లో తెరకెక్కుతున్న ఈ యాక్షన్ మూవీ ఐదు భాషల్లో రిలీజ్ కాబోతుంది. గతేడాది 'అలవైకుంఠపురంలో' మూవీతో బ్లాక్ బస్టర్ హిట్ అందుకున్నాడు అల్లు అర్జున్. అది త్రివిక్రమ్ - అల్లు అర్జున్ కాంబినేషన్ లో హ్యాట్రిక్ సినిమా. అందులో ఓ మధ్యతరగతి స్టైలిష్ ఎంప్లాయి క్యారెక్టర్ లో కనిపించాడు. కానీ ఈసారి స్టైలిష్ క్యారెక్టర్స్ కు బ్రేక్ ఇచ్చాడు. ఆద్యంతం ఆకట్టుకునేలా నేచురల్ రియల్ అండ్ రస్టిక్ క్యారెక్టర్ పుష్పరాజ్ గా రాబోతున్నాడు. అయితే సుకుమార్ - అల్లు అర్జున్ కాంబోలో రెడీ అవుతున్న పుష్ప మూవీ కూడా మూడోదే కావడం విశేషం. మరి ఈ కాంబో హ్యాట్రిక్ హిట్ అందుకుంటుందా లేదా అనేది రిలీజ్ అయ్యాకే తెలుస్తుంది. కానీ ఫ్యాన్స్ ఊరుకోరు కదా. సినిమా బ్లాక్ బస్టర్ అయినట్లు పోస్టర్స్ - టీజర్స్ - ట్రైలర్స్ తోనే రచ్చ చేసేస్తారు. సినిమా చివరిదశలో ఉండగానే ఫ్యాన్స్ హవా మాములుగా లేదు. అల్లు అర్జున్ సోషల్ మీడియాలో చాలా యాక్టీవ్. తనకు సంబంధించిన అన్ని విషయాలు అభిమానులతో ఎప్పటికప్పుడు షేర్ చేసుకుంటాడు. అయితే అల్లు ఫ్యాన్స్ హైపర్ యాక్టీవ్. అందుకే సినిమాకు సంబంధించి ఎలాంటి చిన్న వార్త తెలిసినా రచ్చ చేసేస్తారు. ప్రస్తుతం పుష్ప సినిమాలో అల్లు అర్జున్ క్యారెక్టర్ గురించి కూడా కథనాలు వైరల్ చేసేస్తున్నారు. ఈ సినిమాలో బన్నీ ఊరమాస్ రఫ్ లుక్కులో లారీడ్రైవరుగా కనిపించనున్నాడు. ఆల్రెడీ రిలీజ్ చేసినటువంటి పుష్ప పోస్టర్లు- టీజర్ చూస్తేనే సినిమా అడవుల్లో అక్రమంగా జరిగే ఎర్రచందనం స్మగ్లింగ్ నేపథ్యంలో తెరకెక్కుతుందని అర్థమవుతుంది. అయితే ఈ సినిమాలో అల్లు అర్జున్ మాత్రం ఇదివరకటిలా కాకుండా కంప్లీట్ డిఫరెంట్ రోల్ లో కనిపించనున్నట్లు తెలుస్తుంది. ఈ సినిమాకు రాక్ స్టార్ దేవిశ్రీప్రసాద్ సంగీతం అందిస్తుండగా.. యంగ్ సెన్సేషన్ రష్మిక మందన హీరోయిన్గా నటిస్తుంది. జులైలో పుష్ప తదుపరి షెడ్యూల్ ప్రారంభం కాబోతుంది.




Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printing at :SEHASAI PRINTERS, D. 3-88, CHANRA TEATRE, GOSALA MAIN ROAD PENAMALURU MANDAL, DIST KRISHNA , ANDHRAPRADESH.,Published at H.No. 5+-61-3,Rajendra Nagar,Seetham peta, Visakha patnam-16,Andhrapradesh,India. Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com